9th HAPPY ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 11 సంచిక :334 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం, 8 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :334 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 8 August 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయం





- ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.25 వేలు 'నేతన్న భరోసా' కింద సాయం
- చేనేత మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు
- చేనేత ఉత్పత్తులపై 5% జీఎస్టీ రీయింబర్స్‌మెంట్
- ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం

పెన్ పవర్ డెస్క్:చేనేత కార్మికుల సంక్షేమం, వారి అభివృద్ధి పట్ల మంత్రి నారా లోకేశ్ చూపిన చిత్తశుద్ధి, పట్టుదల అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఓటమి పాలైనప్పటికీ మంగళగిరి ప్రజలను, ముఖ్యంగా నేతన్నలను అంటిపెట్టుకుని వారి కోసం పనిచేసిన లోకేశ్ కృషి వల్లే ఈరోజు ప్రభుత్వం చేనేతలకు మరింత మేలు చేయగలుగుతోందని అన్నారు. నేడు మంగళగిరిలో జరిగిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేనేత వర్గానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ పలు కీలక వరాలను ప్రకటించారు. మంగళగిరిలో మంత్రి లోకేశ్ చొరవతో ఏర్పాటైన 'వీవర్‌శాల'ను సందర్శించిన అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. "గత ఎన్నికల్లో ఓడిపోయినా మంగళగిరిని వీడకుండా, ఇక్కడి నేతన్నల కోసం లోకేశ్ నిరంతరం శ్రమించారు. ప్రతిపక్షంలో ఉండగానే 873 మందికి అత్యాధునిక రాట్నాలు అందించారు. 20 మగ్గాలతో వీవర్‌శాల ఏర్పాటు చేసి, 3,000 కుటుంబాలకు అండగా నిలవడం పేదల పట్ల, చేనేతల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఒకప్పుడు 5,000 ఓట్ల తేడాతో ఓడిన చోటే, ఈసారి 91 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలవడం ఆయన సేవకు ప్రజలు ఇచ్చిన తీర్పు" అని చంద్రబాబు కొనియాడారు.

**నేతన్నలపై చంద్రబాబు వరాల జల్లు**

ఈ సందర్భంగా రాష్ట్రంలోని చేనేత కళాకారుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల హామీలను నెరవేరుస్తూ, ప్రతి చేనేత కుటుంబానికి 'నేతన్న భరోసా' పథకం కింద ఏటా రూ.25,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అంతేకాకుండా, ఈ నెల నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 వేల చేనేత, 50 వేల మరమగ్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని,

-2లో..

## చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని



- చంద్రబాబుకి వయసు పెరిగే కొద్దీ సంకుచిత ఆలోచనా ధోరణి పెరిగిపోతోందన్న పేర్ని నాని
- పులివెందులలో గెలిచి వాపును చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా
- జగన్ అధికారంలోకి వస్తే మీ గతి ఏమవుతుందో ఆలోచించుకోవాలని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకి వయసు పెరిగే కొద్దీ సంకుచిత ఆలోచనా ధోరణి పెరిగిపోతోందని ఆయన మండిపడ్డారు. ఖాళీగా ఉన్న స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిందేనని... అయితే, కేవలం పులివెందుల జడ్పీటీసీకి మాత్రమే బైఎలెక్షన్ పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పులివెందుల జెడ్పీటీసీకి నామినేషన్ వేశామని చెప్పారు.

వైసీపీ నామినేషన్ వేసినప్పటి నుంచి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి రౌడీలను దించారని పేర్ని నాని దుయ్యబట్టారు. చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలను కేవలం సినిమాల్లోనే చూస్తుంటామని అన్నారు. కానీ, ఇప్పుడు చంద్రబాబు వాటిని అందరికీ నేర్పిస్తున్నారని చెప్పారు. బీసీ నేత అయిన వైసీపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్, రాముపై దాడి చేయించారని మండిపడ్డారు. కత్తులు, రాడ్లతో పైశాచికంగా దాడి చేశారని, కార్లను ధ్వంసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

-2లో..

## రైతుల కోసం ఎంతటి మూల్యమైనా చెల్లిస్తా..

### అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్

భారత ఎగుమతులపై మరో 25 శాతం సుంకం పెంచిన అమెరికా

రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న ప్రధాని మోదీ

దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉందన్న ప్రధాని



పెన్ పవర్ డెస్క్: దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, వారి కోసం ఎంతటి మూల్యం చెల్లించడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకార చర్యగా భారత ఎగుమతులపై అమెరికా బుధవారం అదనంగా 25 శాతం సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. గత నెల 20న విధించిన 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు. "రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషయంలో భారత్ ఎన్నటికీ రాజీపడదు. ఇందుకోసం నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసు. అయినా నేను సిద్ధంగా ఉన్నాను. దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉంది" అని ఆయన తేల్చిచెప్పారు. అమెరికా చర్యపై భారత విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. దేశ ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే తమ దిగుమతులు ఉంటాయని తెలిపింది.

## ఈసీ చేతిలో ప్రజాస్వామ్యం ఖూనీ... మోదీ కోసమే!

- ఈసీ, బీజేపీ కుమ్మక్కయ్యాయన్న రాహుల్ గాంధీ
- ఎన్నికల ప్రక్రియను ఈసీనే నీరుగారుస్తోందని ఆరోపణ
- మహారాష్ట్రలో 5 నెలల్లో కోటి ఓట్లు పెరగడంపై ప్రశ్నలు
- ఓటర్ల జాబితాల్లో తీవ్ర అవకతవకలున్నాయని విమర్శ
- సీసీటీవీ ఫుటేజ్, డేటా ఇవ్వట్లేదన్న రాహుల్



పెన్ పవర్ డెస్క్:కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఈసీ ఇప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే సంస్థగా కాకుండా, దాన్ని ఓ క్రమపద్ధతిలో కూల్చివేయడానికి సహకరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. బీజేపీతో

-2లో..

## అమెరికా-భారత్ మధ్య పెరిగిన గ్యాప్...

### అవకాశాన్ని అనుకూలంగా మలుచుకునే దిశగా పాకిస్థాన్

- ట్రంప్ సుంకాలతో అమెరికా, భారత్ మధ్య పెరిగిన గ్యాప్
- తమ దేశ ప్రయోజనాలే ముఖ్యమంటున్న భారత్
- ట్రంప్ తీరును తప్పుబడుతున్న సొంత పార్టీ నేతలు
- అమెరికాతో బంధాలను బలోపేతం చేసుకునే దిశగా పాక్ అడుగులు
- మరోసారి అమెరికాకు వెళుతున్న పాక్ ఆర్మీ చీఫ్

-2లో..



## ఇక్కడ పోటీ చేస్తున్నది బీటెక్ రవి భార్య కాదు.. పరోక్షంగా చంద్రబాబే పోటీ చేస్తున్నారు



- రణరంగంగా మారిన పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య లతారెడ్డి
- పులివెందుల వైసీపీ కుటుంబానికి అడ్డా అన్న కేతిరెడ్డి

పెన్ పవర్ డెస్క్:జడ్పీటీసీ ఉప ఎన్నిక నేపథ్యంలో పులివెందుల రణరంగంగా మారింది. ఎన్నిక జరుగుతున్న ఒకే ఒక్క జడ్పీటీసీ స్థానంలో 11 మంది పోటీ చేస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి మొయిళ్ల శివకళ్యాణ్ రెడ్డి బరిలోకి దిగారు.

పులివెందుల వైఎస్ కుటుంబానికి కంచుకోట కావడంతో వైసీపీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు ప్రచార రంగంలోకి దిగారు. వైసీపీ గెలుపు కోసం తమవంతు ప్రయత్నం చేస్తున్నారు.

ఈ క్రమంలో ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఈరోజు పులివెందులలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ... జడ్పీటీసీ ఎన్నికను తాము అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామని తెలిపారు. పులివెందుల వైఎస్ కుటుంబానికి అడ్డా అని... ఆ నమ్మకాన్ని మరోసారి నిలబెట్టేందుకే తాను ఇక్కడకు ప్రచారం కోసం వచ్చానని చెప్పారు.

ఇక్కడ పోటీ చేస్తున్నది బీటెక్ రవి భార్య లతారెడ్డి కాదని...

-2లో..

## ఉప రాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ




- సెప్టెంబర్ 9న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు
- నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 తుది గడువు
- 25న నామినేషన్ల ఉపసంహరణ

పెన్ పవర్ డెస్క్:ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9న ఎన్నికలు నిర్వహించనున్నట్టు చెబుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 21న చివరి తేదీగా ప్రకటించింది. 22న నామినేషన్ల పరిశీలన,

-2లో..

## చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా



మంగళగిరిలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

చేనేత కార్మికులు కాదు, కళాకారులంటూ మంత్రి లోకేష్ ప్రశంస

యువగళంలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:చేనేత కార్మికులను కేవలం కార్మికులుగా కాకుండా, అద్భుతమైన డిజైన్లు సృష్టించే కళాకారులుగా గౌరవిస్తానని, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే తన లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా

-2లో..

## జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం.. లోయలో పడ్డ సీఆర్పీఎఫ్ వాహనం..

జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

లోయలో పడిపోయిన సీఆర్పీఎఫ్ జవాన్ల వాహనం

ఘటనా స్థలంలోనే ముగ్గురు జవాన్ల మృతి

మరో 10 మందికి తీవ్ర గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం

రంగంలోకి దిగిన ఆర్మీ హెలికాప్టర్లు, కొనసాగుతున్న సహాయక చర్యలు



-2లో..

# నేతన్నందరికీ శుభాకాంక్షలు

**జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన వైయస్ జగన్**



**పెన్ పవర్ డెస్క్:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలందరికీ వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ గారి చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజారె నాగరాజు (పొందూరు)లకు అభినందనలు తెలుపుతూ వైయస్ జగన్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైయస్ఆర్ నేతన్న నేస్తం పథకం– ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం. వైయస్ఆర్ నేతన్న నేస్తం కింద రూ.969.77 కోట్లు, నేతన్నల పింఛన్ కోసం రూ.1,396.45 కోట్లు, ఆప్కోకు పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించాం. అంతేకాదు వివిధ పథకాల ద్వారా నేతన్నలకు రూ.3,706.16 కోట్లు సాయం చేశాం. ఇది ఒక రికార్డు.

**నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం.**

చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ–కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఇలా ప్రతి అడుగులోనూ చేనేతలకు అండగా నిలిచాం.

ఈ ప్రభుత్వం చేనేతలకు నడుస్తున్న పథకాలను ఆపేసి ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసింది.

జీఎస్టీ రీయింబర్స్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీన్ని అమలు చేయాలంటే దాదాపు రూ.250 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని నేతన్నలు చెబుతున్నారు. రెండు బడ్జెట్‌లలో పెట్టింది సున్నా.

పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారు. 14 నెలలు గడిచినా అమలు చేయలేదు.

కరెంటు సబ్సిడీ ఇవ్వలేదు, కానీ కరెంటు ఛార్జీలు అమాంతంగా పెంచారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు రూ.19వేల కోట్ల మేర కరెంటు షాక్ ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వం చేనేతలను ఏ రకంగా ఆదుకున్నట్లు?

పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏమీ కనిపించడం లేదు. అన్ని వర్గాల మాదిరిగానే చంద్రబాబు చేనేతలను వంచించారు, మోసం చేశారు.

# ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరు?..

# ఫైనల్ చేసే బాధ్యత ఆ ఇద్దరిదే!

**ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై ఎన్డీయే కూటమి కీలక నిర్ణయం**

**అభ్యర్థిని ఖరారు చేసే పూర్తి బాధ్యత ప్రధాని మోదీ, జేపీ నడ్డాలకు అప్పగింత**

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన భేటీలో ఏకగ్రీవ తీర్మానం**

**ఆరోగ్య కారణాలతో జగ్‌దీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన పదవి**

**సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక, అదే రోజు ఓట్ల లెక్కింపు**

**ఎన్డీయే అభ్యర్థికే విజయావకాశాలు.. ఇప్పటికే మిత్రపక్షాల సంపూర్ణ మద్దతు**



**పెన్ పవర్ డెస్క్:** ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) కీలక నిర్ణయం తీసుకుంది. తమ కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే పూర్తి అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు అప్పగిస్తూ గురువారం నాడు ఏకగ్రీవంగా తీర్మానించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ల సమావేశం జరిగింది. ఈ భేటీకి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభాపక్ష నేత, కేంద్ర మంత్రి జేపీ నడ్డా సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సమావేశం అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వివరాలను మీడియాకు వెల్లడించారు. "రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్ని మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించే బాధ్యతను ప్రధాని మోదీ, జేపీ నడ్డాలకు అప్పగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించాం. వారు తీసుకునే నిర్ణయానికి ఎన్డీయేలోని భాగస్వామ్య పక్షాలన్నీ కట్టుబడి ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు.

ఆరోగ్య కారణాలను చూపుతూ జగ్‌దీప్ ధన్‌ఖడ్ జులై 21న అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంతో ఉపరాష్ట్రపతి స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. "ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, వైద్యుల సలహా మేరకు నేను భారత ఉపరాష్ట్రపతి పదవికి తక్షణమే రాజీనామా చేస్తున్నాను," అని తన రాజీనామా లేఖలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గురువారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆగస్టు 21 నామినేషన్లకు చివరి తేదీ కాగా, సెప్టెంబర్ 9న పోలింగ్, ఓట్ల లెక్కింపు జరగనుంది. పార్లమెంట్ ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో ఎన్డీయేకు స్పష్టమైన మెజారిటీ ఉన్నందున, కూటమి బలపరిచిన అభ్యర్థి విజయం లాంఛనమే కానుంది. జేడీ(యూ), శివసేన, అప్నా దళ్ సహా పలు మిత్రపక్షాలు ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీకి బేషరతు మద్దతు ప్రకటించాయి.

# నేతన్నల సంక్షేమానికి మంత్రి నారా లోకేశ్ కృషి అభినందనీయం

- మొదటి పేజీ తరువాయి

దీనివల్ల ప్రభుత్వంపై ఏటా రూ.190 కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు.

**జీఎస్టీ రీయింబర్స్‌మెంట్**

చేనేత ఉత్పత్తులపై విధిస్తున్న 5 శాతం జీఎస్టీని ప్రభుత్వమే రీయింబర్స్ చేస్తుందని, దీనికోసం ఏటా రూ.15 కోట్లు కేటాయిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. రూ.5 కోట్లతో పొదుపు నిధి (థ్రిఫ్ట్ ఫండ్) ఏర్పాటు చేసి 5,386 మంది కళాకారులకు ప్రయోజనం కల్పిస్తామన్నారు. చేనేత హక్కుల కోసం పోరాడిన యోధుడు ప్రగడ కోటయ్య జయంతిని ఇకపై అధికారికంగా నిర్వహిస్తామని, విజయవాడ–గుంటూరు జాతీయ రహదారిపై ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**బీసీలకు అండగా ఉంటాం**

బీసీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. నాయి బ్రాహ్మణుల సెలూన్లకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, దీని ద్వారా 40 వేల కుటుంబాలకు మేలు జరుగుతుందని ప్రకటించారు. త్వరలోనే 'ఆదరణ–3' పథకాన్ని ప్రారంభిస్తామని, గీత కార్మికులకు, వడ్డెరలకు, మత్స్యకారులకు, యాదవులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వారి బెదిరింపులకు లొంగకుండా కూటమికి అండగా నిలిచిన బీసీల సంక్షేమానికి తన చివరి శ్వాస వరకు పనిచేస్తానని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# చేనేత కళాకారుల ఆదాయం రెట్టింపు చేస్తా

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, మగ్గాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ, "దారానికి రంగు వేయడం నుంచి చీర నేసే వరకు నేతన్నలు పడే కష్టం నేను ప్రత్యక్షంగా చూశాను. అందుకే వారిని చేనేత కళాకారులుగా పిలుస్తున్నాను" అని అన్నారు. 2019 ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, మంగళగిరి ప్రజలు తనను సొంత కుటుంబ సభ్యుడిలా ఆదరించారని గుర్తుచేసుకున్నారు. ఆ ఓటమి తనలో కసి పెంచిందని, ఐదేళ్లు ప్రజలకు అండగా నియోజకవర్గంలోనే పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడే చేనేతలను ప్రోత్సహించడానికి 873 రాట్నాలను ఉచితంగా అందించామని, కరోనా కష్టకాలంలోనూ అండగా నిలిచామని లోకేశ్ వివరించారు. వీవర్ శాల ఏర్పాటు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం వంటి చర్యల ద్వారా ఇప్పటికే చేనేతల ఆదాయం 30 శాతం పెరిగిందని, అయితే వారి ఆదాయం రెట్టింపు అయ్యేవరకు తాను సంతృప్తి చెందనని అన్నారు. స్వర్ణకారుల సంక్షేమం కోసం కూడా ప్రత్యేక సంఘం ఏర్పాటుచేసి ఆరోగ్య బీమా, ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు.

యువగళం పాదయాత్రలో చేనేతలను దత్తత తీసుకుంటానని చెప్పిన మాటను కొందరు ఎగతాళి చేశారని, కానీ చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఆ నిర్ణయం తీసుకున్నానని లోకేశ్ ఉద్ఘాటించారు. తన కుటుంబం మంగళగిరి చేనేత వస్త్రాలనే వినియోగిస్తుందని, జాతీయ నేతలను కలిసినప్పుడు మంగళగిరి శాలువాలనే బహూకరిస్తానని చెప్పారు.

యువగళంలో చేనేతలకు ఇచ్చిన హామీలైన థ్రిఫ్ట్ ఫండ్ పునరుద్ధరణ, చేనేత భరోసా కింద రూ.25వేల ఆర్థిక సాయం, స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలను సీఎం చంద్రబాబు సహకారంతో నెరవేర్చామని లోకేశ్ ప్రకటించారు. ముఖ్యమంత్రి సహకారంతో మంగళగిరి నియోజకవర్గంలో సుమారు 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేష్ వివరించారు. 31 కమ్యూనిటీ హాళ్లు, మోడల్ లైబ్రరీ, నాలుగు లేన్ల రహదారి, 100 పడకల ఆసుపత్రి, భూగర్భ డ్రైనేజ్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, ఎయిమ్స్ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన నందం అబద్దయ్య, తమ్మిశెట్టి జానకమ్మ, చిల్లపల్లి శ్రీనివాసరావు వంటి వారికి రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చి తగిన గుర్తింపు కల్పించామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి ఎస్. సవిత, సుచిత్ర ఎల్లా, పంచుమర్తి అనూరాధ, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా–భారత్ మధ్య పెరిగిన గ్యాప్...

# అవకాశాన్ని అనుకూలంగా మలుచుకునే దిశగా పాకిస్థాన్

**పెన్ పవర్ డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్థాన్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. అదనపు సుంకాలతో భారత్ ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాన్ని ఆయన చేస్తున్నారు. మరోవైపు, ఆపరేషన్ సిందూర్ తర్వాత గత జూన్ లో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ అమెరికాకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా వైట్ హౌస్ లో మునీర్ కు గౌరవ మర్యాదలు లభించాయి. ఆ పర్యటన సందర్భంగా ట్రంప్ కు నోబెల్ శాంతి బహుమతికి మునీర్ మద్దతు ప్రకటించారు. తాజాగా మునీర్ మరోసారి అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్న ఇండియాపై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. తొలుత సుంకాలను 25 శాతం పెంచిన ట్రంప్... భారత్ తన దారిలోకి రాకపోయేసరికి జరిమానాగా సుంకాలను మరో 25 శాతం పెంచారు. ఇదే సమయంలో పాకిస్థాన్ పై స్వల్ప సుంకాలను విధించారు.

ఈ క్రమంలో అమెరికాతో భారత్ కు గ్యాప్ కొంత పెరిగింది. తమకు తమ దేశ ప్రయోజనాలే ప్రధానమని భారత్ స్పష్టం చేసింది. ట్రంప్ వ్యవహారశైలిపై భారత్ లో తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ట్రంప్ పార్టీకి చెందిన కొందరు నేతలు కూడా ఆయన తీరును తప్పుబడుతున్నారు. నమ్మకమైన మిత్రదేశం భారత్ తో కయ్యం వద్దని హితవు పలుకుతున్నారు. మరోవైపు, ఇదే సమయంలో... అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి పాక్ ప్రయత్నిస్తోంది. భారత్, అమెరికా మధ్య కొంత మేర బలహీనపడ్డ బంధాన్ని తనకు అనుకూలంగా మలుచుకునేందుకు కార్యాచరణ మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే జనరల్ మునీర్ మరోసారి అమెరికాకు వెళ్తున్నారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

- మొదటి పేజీ తరువాయి

25న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. సెప్టెంబర్ 9న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈసీ పేర్కొంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ జులై 21న ఆరోగ్య కారణాలతో ఆకస్మికంగా రాజీనామా చేయడంతో ఈ పదవి ఖాళీ అయింది. ఆయన పదవీకాలం వాస్తవానికి ఆగస్టు 2027 వరకు ఉంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం మధ్యంతర ఎన్నికల ద్వారా ఎన్నికైన వ్యక్తికి పూర్తి ఐదేళ్ల పదవీకాలం ఉంటుంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం పార్లమెంటులోని ఉభయ సభల (లోక్‌సభ, రాజ్యసభ) సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికలో ఎంపీలందరూ (ఎన్నికైనవారు, నామినేటైనవారు) పాల్గొంటారు. సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు పద్ధతి ద్వారా ఈ ఎన్నికలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతాయి.

# చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన పేర్ని నాని

- మొదటి పేజీ తరువాయి

జగన్ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి గతి పడుతుందో మీరే ఆలోచించుకోవాలని హెచ్చరించారు.

పులివెందులలో జరిగిన దాడి గురించి పోలీసులకు ముందే తెలుసని పేర్ని నాని ఆరోపించారు. సినిమా స్క్రిప్ట్ మాదిరి మొత్తం వ్యవహారం పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందని అన్నారు. పులివెందులలో గెలిచామని తమ వాపును చూపించుకునే ప్రయత్నాన్ని చంద్రబాబు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఒక్క కేసు లేనివారిపై కూడా బైండోవర్లు పెట్టారని మండిపడ్డారు. ఎన్నికల చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని అన్నారు. జనాలను భయభ్రాంతులకు గురిచేసి గెలిచామని జబ్బలు చరుచుకోవద్దని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషనర్ మౌనంగా ఉంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషనర్ ను కోరామని చెప్పారు.

# విజయవాడలో రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ

# ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్సీ

**విజయవాడలో ఏసీబీకి చిక్కిన గిరిజన సంక్షేమ ఈఎన్సీ అబ్బవరపు శ్రీనివాస్**

**లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

**ఏకలవ్య స్కూళ్ల బిల్లుల కోసం రూ. 25 లక్షలు డిమాండ్**

**కాంట్రాక్టర్ నుంచి నగదు స్వీకరిస్తుండగా అరెస్ట్**

**భారీ అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న ఏసీబీ**

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖలో ఓ ఉన్నత స్థాయి అధికారి అవినీతి బాగోతం బయటపడింది. ఆ శాఖ ఇంజనీర్–ఇన్–చీఫ్ (ఈఎన్సీ) అబ్బవరపు శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విజయవాడలో అరెస్ట్ చేశారు. ఓ కాంట్రాక్టర్ నుంచి రూ. 25 లక్షల లంచం తీసుకుంటుండగా ఆయన రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం సంచలనం సృష్టించింది.

వివరాల్లోకి వెళితే... రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన నిర్మాణ పనుల బిల్లులను మంజూరు చేసేందుకు కాంట్రాక్టర్ కృష్ణంరాజు నుంచి ఈఎన్సీ శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశారు. బిల్లుల చెల్లింపు కోసం మొత్తం రూ. 50 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా గుత్తేదారు ఇప్పటికే రూ. 25 లక్షలు చెల్లించారు.

అయితే, మిగిలిన రూ. 25 లక్షల కోసం శ్రీనివాస్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో, వేధింపులు తట్టుకోలేక కాంట్రాక్టర్ కృష్ణంరాజు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం గురువారం నాడు శ్రీనివాస్ రూ. 25 లక్షల నగదును స్వీకరిస్తున్న సమయంలో అధికారులు ఆయన్ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంలోని కీలకమైన శాఖలో ఇంజనీర్–ఇన్–చీఫ్ స్థాయి అధికారి లంచం కేసులో పట్టుబడటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# జమ్మూ కశ్మీర్‌లో ఘోర ప్రమాదం..

# లోయలో పడ్డ సీఆర్పీఎఫ్ వాహనం..

**పెన్ పవర్ డెస్క్:** జమ్మూ కశ్మీర్‌లో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) జవాన్లు ప్రయాణిస్తున్న వాహనం లోతైన లోయలో పడిపోవడంతో ముగ్గురు జవాన్లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దుర్ఘటనలో మరో 10 మంది జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. ఉధంపూర్ జిల్లాలోని బసంత్‌గఢ్ ప్రాంతంలో ఈ విషాదం జరిగింది. కొండ ప్రాంతంలోని ఒక ప్రదేశానికి వెళ్తుండగా, మలుపు వద్ద డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో వాహనం రోడ్డుపై నుంచి జారి పక్కనే ఉన్న లోతైన లోయలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు జవాన్లు దుర్మరణం పాలయ్యారని అధికారులు ధ్రువీకరించారు.

ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే స్థానిక అధికారులు, పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడిన వారిని వెంటనే ప్రమాద స్థలం నుంచి బయటకు తీశారు. గాయపడిన 10 మందిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో, మెరుగైన చికిత్స కోసం వారిని ఆసుపత్రికి తరలించారు. ఉధంపూర్ డిప్యూటీ కమిషనర్ అభ్యర్థన మేరకు, తీవ్రంగా గాయపడిన వారిని తరలించేందుకు ఆర్మీ హెలికాప్టర్లను రంగంలోకి దించారు.

ఈ ఘటనపై స్థానిక ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "బసంత్‌గఢ్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ వాహనం ప్రమాదానికి గురైన వార్త కలచివేసింది. డిప్యూటీ కమిషనర్ సలోని రాయ్‌తో మాట్లాడాను. ఆమె స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. సహాయక చర్యలు తక్షణమే ప్రారంభమయ్యాయి. స్థానికులు కూడా స్వచ్ఛందంగా సాయం చేస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు.

జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి, రాంబన్, ఉధంపూర్ వంటి కొండ ప్రాంతపు జిల్లాల్లో ప్రమాదకరమైన రహదారులు, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వంటి కారణాలతో తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ విభాగం అధికారులు తెలిపారు. ప్రాణాంతకమైన ప్రమాదాలను నివారించేందుకు ఈ జిల్లాల్లో ప్రత్యేక ట్రాఫిక్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు.

# ఇక్కడ పోటీ చేస్తున్నది

# బీటెక్ రవి భార్య కాదు..

# పరోక్షంగా చంద్రబాబే పోటీ చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

పరోక్షంగా సీఎం చంద్రబాబే పోటీ చేస్తున్నారని కేతిరెడ్డి అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కుప్పంలో అనేక స్థానాల్లో తమ పార్టీ గెలుపొందిందని గుర్తు చేశారు. పులివెందులను ఎవరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలందరికీ తెలుసని అన్నారు.

# ఈసీ చేతిలో

# ప్రజాస్వామ్యం ఖూనీ...

# మోదీ కోసమే!

- మొదటి పేజీ తరువాయి

ఈసీ కుమ్మక్కై ఎన్నికల ప్రక్రియను పూర్తిగా తారుమారు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ధ్వజమెత్తారు.

ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా విశ్వసనీయతపై ఆయన తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. "అసలు ఓటర్ల జాబితా కచ్చితంగా ఉందా? సరైన వ్యక్తులు ఓటు వేయగలుగుతున్నారా? ప్రజల్లో తీవ్రమైన అనుమానాలు ఉన్నాయి, వాటికి బలమైన కారణాలు కూడా ఉన్నాయి" అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల మధ్య కేవలం ఐదు నెలల వ్యవధిలో ఏకంగా కోటి మంది కొత్త ఓటర్లు ఎలా పెరిగారని ఆయన ప్రశ్నించారు. "లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మేము ఘన విజయం సాధించాం. కానీ కొన్ని నెలల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తుడిచిపెట్టుకుపోయాం. ఈ మధ్యలో కోటి మంది కొత్త ఓటర్లు పుట్టుకొచ్చారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఈసీని కోరినా వారి నుంచి సమాధానం లేదు" అని ఆయన పేర్కొన్నారు.

అంతేకాకుండా, హర్యానా, మధ్యప్రదేశ్‌లలో ఒపీనియన్ పోల్స్‌కు, తమ అంతర్గత సర్వేలకు, వాస్తవ ఫలితాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని, ఫలితాలను ముందుగానే నిర్దేశించినట్లుగా ఉందని రాహుల్ ఆరోపించారు. మహారాష్ట్రలో పోలింగ్ కేంద్రాల వద్ద పెద్దగా క్యూలు లేనప్పటికీ, సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ శాతం అమాంతం పెరిగిపోవడం వెనుక ఆంతర్యమేమిటని నిలదీశారు.

విశ్లేషణ కోసం ఓటర్ల జాబితా సాఫ్ట్ కాపీలను ఈసీ ఉద్దేశపూర్వకంగా నిరాకరిస్తోందని, సీసీటీవీ ఫుటేజ్‌ను ధ్వంసం చేస్తోందని రాహుల్ ఆరోపించారు. "ప్రధాని మోదీ కేవలం 25 సీట్ల మెజారిటీతో ఉన్న ప్రధాని. ఆయన అధికారంలో కొనసాగాలంటే 25 సీట్లను దొంగిలిస్తే సరిపోతుంది. అందుకే ఎన్నికల సంఘం నిజాలను కప్పిపుచ్చుతోంది" అని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 7 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీతల అప్పలరాజు కుమార్తె శిరీష, గిరీష్ వివాహ వేడుకకు జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో వైసిపి నాయకుడు, కార్యకర్తలు, వివాహ ఆహ్వానితులు పలువురు పాల్గొన్నారు.


# పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతమయ్యేలా పటిష్ట ఏర్పాట్లు



జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 07:** ఈ నెల 09వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించనున్నారని పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగి, లగిసపల్లి గ్రామాల్లో ఈనెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా వంజంగి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, ఎస్పీఅమిత్ బర్దార్ , జెసి అభిషేక్ గౌడ, సీఎం పర్యటన ఏర్పాటు కమిటీ ప్రతినిధులు, స్థానిక జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ , మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సందర్శించి ఏర్పాట్లను వంజంగి గ్రామ మహిళలుతో గిరిజన సంప్రదాయాలు సంబంధించిన పండగలు ప్రదర్శన పై ఏ విధంగా చేయాలనే దానిపై చర్చించారు.గ్రామ సావడి వద్ద గిరిజన సంప్రదాయాల పండగల ప్రదర్శనలో గిరిజన మహిళలతో మమేకమవ్వనున్నారు. అనంతరం సమీపంలో ఉన్న ఓ నివాస గృహంలో హెూమ్ స్టే పరిశీలించనున్నారు.తర్వాత కాఫీ తోటలు పరిశీలించి కాఫీ రైతులతో ముచ్చటించనున్నారు. అనంతరం లగిసపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని తర్వాత లగిసిపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన సభ వేదికలో కార్యకర్తలు తో సమావేశం నిర్వహిస్తారు.ఈ పర్యటన ఏర్పాట్ల పరిశీలనా కార్యక్రమంలో పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, సహాయ కలెక్టర్ నిశాంత్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.



## ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పున రుద్ధరించడానికి కఠిన నిర్ణయాలు

**శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారా యణ లేఖ**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 7 :** రెవెన్యూ సంబంధిత భూములను పై వచ్చిన ఆరోపణలు పై విచారణ చేయడం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారా యణ లేఖ రాయడం జరిగింది, రెవెన్యూ సంబం ధిత విషయాలను నిర్వహించడంలో ప్రభుత్వం యొక్క విశ్వసనీయత, ముఖ్యంగా మాజీ సైనికులకు చెందిన భూములు మరియు స్వార్థ పూరిత ఆసక్తి సమూహాలచే ఫ్రీహెూల్డ్ భూము లను స్వాధీనం చేసుకోవడం వంటి వాటిపై తీవ్ర మైన ప్రభావాలను కలిగించే అత్యంత ఆందోళ నకరమైన విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ లేఖ రాయడం జరిగింది .మాజీ సర్వీస్‌మెన్‌కి చెందిన భూము లు మరియు ఫ్రీహెూల్డ్ ల్యాండ్స్‌కి సంబంధించి ఇటీవల వెలుగులోకి వచ్చిన వివాదాస్పద ఘటనల పట్ల నా తీవ్ర ఆందోళనను వ్యక్తం చేయదలుచుకున్నాని. వివిధ మీడియా క్లిప్పిం గ్స్ ద్వారా ఈ వ్యవహారం ప్రస్తుతం మీ దృష్టికి వచ్చినట్టు భావిస్తున్నాని వాటిలో కొన్ని ముఖ్య మైన ఆధారాలను మీ సూచనార్థం ఈ లేఖకు జత చేశాను తెలిపారు.ఈ అంశంపై గౌరవసభా పతి అయ్యన్న పాత్రుడు తన ప్రసంగంలో తీవ్రమైన అసమానతలను బయటపెట్టారు. ఆయా భూముల స్వాధీనపరచడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సీనియర్ అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం వంటి అంశాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నా యి. రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి.భీమిలి నియోజకవర్గానికి చెందిన గౌరవ ఎమ్మెల్యే శ్రీగంటా శ్రీనివాసరావు గారు కూడా ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, న్యాయ విచారణ అవసరమని స్పష్టం చేశారు.ఈ అంశం మొత్తం పరిపాలనా వ్యవస్థ సామర్థ్యం, పారదర్శకతపై ప్రజల్లో అనేక అను మానాలను కలిగిస్తోంది. భూమి కొల్లగొట్టడం ల్యాండ్ గ్రాబింగ్ మరియు అధికారుల, రాజకీ య నాయకుల మధ్య ఏర్పడుతున్న అనుహ్యా మైన మరియు అనైతిక సంబంధాలు ప్రజా నమ్మకాన్ని దెబ్బతీ యగలవని స్పష్టం అవుతోం ది.ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకుని, నిష్పక్ష పాతమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని, ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పున రుద్ధరించడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవా లని, భూకబ్జాదారు లు మరియు తప్పు చేసిన అధికారుల మధ్య వికృత మరియు అపవిత్ర పొత్తు సంబంధాన్ని గట్టిగా అణిచివేయాలి. అని లేఖలో పేర్కొన్నా రు.

## జేపీ నడ్డాతో ఎం.పీ భరత్ భేటీ

- ఔషధ విద్యా సంస్థ ఎన్ఐపిఈఆర్ స్థాపన, సిజిహెచ్ఎస్ సేవల విస్తరణపై చర్చ
- నగర అభివృద్ధికి అవసర మైన సహకారం అందిస్తామని హామీ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 7 :** విశాఖపట్నంలో ఔషధ విద్య, పరిశోధన సామ ర్థ్యాలు, మరియు ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి చేపట్టా ల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా తో విశాఖ ఎం.పీ.భరత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎం.పీ.భరత్, విశాఖపట్నంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ను స్థాపించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఇప్పటికే విశాఖలో డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, దివిస్ లాంటి ప్రముఖ ఔషధ సంస్థలు కొనసాగుతున్నాయని, 200కిపైగా ఫార్మా యూనిట్లున్నాయని తెలిపా రు. అలాగే, పోర్టు, రైల్వే, భోగాపురం ఇంటర్నేష నల్ ఎయిర్‌పోర్ట్ వంటి కనెక్టివిటీ వసతులతో కూడిన ఈ నగరం, దేశంలోని ఔషధ పరిశ్రమకు ప్రధాన కేంద్రంగా నిలవగల దని వివరించారు. ఎన్ఐపిఈఆర్ స్థాపనతో పరిశోధన, విద్యా- పరిశ్రమ అనుసంధానం, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు.

అలాగే, విశాఖపట్నం మరియు పరిసర ప్రాంతా ల్లో నివసిస్తున్న దాదాపు 30,000 కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు మెరుగైన ఆరోగ్య సేవల అవసరం ఉందని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న సి.జి.హెచ్.ఎస్ సేవ లు హైదరాబాద్ ఆధారంగా నడుస్తుండటంతో లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు. ఈ సమస్యలకు పరిష్కారంగా విశాఖలో రెండు సి.జి.హెచ్.ఎస్ వెల్నెస్ సెంటర్లు, అదనపు డైరెక్టరేట్ (అడ్మినిస్ట్రేషన్), జాయింట్ డైరెక్టరేట్ (పాలీ క్లినిక్) కార్యాలయా ల ఏర్పాటు అవసరమని కేంద్ర మంత్రిని కోరా రు.కేంద్ర మంత్రి జెపి నడ్డా, విశాఖను ఔషధ విద్య మరియు ఆరోగ్య సంరక్షణలో ముందం జలో పెట్టే ఈ అభ్యర్థనలను సానుకూలంగా పరిగణిస్తామన్నారు.

## యుటిఎఫ్ లో సభ్యులుగా చేరి విద్యారంగాన్ని కాపాడుకుందాం

**జోలపుట్టు, లబ్బూరు కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలో సభ్యత నమోదు కార్యక్రమం.**

**యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు, కార్యదర్శి సీసా గోపి, జిల్లా కార్యదర్శి ఎం ధర్మారావు.**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 07.** యూటీఎఫ్ లో సభ్యులుగా చేరి విద్యారంగాని కాపాడుకుందామని యుటిఎఫ్ మండల అధ్యక్షులు సమరెడ్డి రాజు, కార్యదర్శి సీసా గోపి, జిల్లా కార్యదర్శి మొస్య ధర్మారావు తెలిపారు. మండల యుటిఎఫ్ శాఖ అధ్యక్షులు రాజు అధ్యక్షతన జోలపుట్టు, లబ్బూరు కాంప్లెక్స్ పరిధిలోని ఉన్నత పాఠశాలలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి యుటిఎఫ్ చేసిన పోరాటాలను వివరిస్తూ, భవిష్యత్తులో ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను పోరాటాల ద్వారా సాధించు కోవాలన్నారు. అవీ సాధించాలంటే ఎక్కువ మంది సభ్యులు యూటీఎఫ్ లో చేరాలని, కాంప్లెక్స్, హైస్కూల్, మండల శాఖలు సమర్థవంతంగా పని చేయాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి పై అధికారులకు యూనియన్ ద్వారా తెలియ పరచాలని కోరారని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లబ్బూరు, పనసపుట్టు, జిల్లా పరిషత్ హై స్కూల్ జోలాపుట్టులో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఆడిట్ కమిటీ సభ్యులు ఏ గాసన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 7 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ (ఉత్తరాంధ్ర జోన్)గా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ నియమించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో పార్టీలో వివిధ పదవులు నాకు కేటాయించారు. అలాగే రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన పదవికి తగిన న్యాయం చేస్తూ యువజన విభాగంను మరింత ప్రతిష్ఠం చేస్తానని హామీ ఇచ్చారు.

## మహిళల కోసం అన్న ఎన్టీఆర్ అనేక చట్టాలు






**మహిళా సంస్థలతోనే వ్యవస్థ బలోపేతం**

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 7 :** సమాజాభివృద్ధికి మౌలిక స్తంభంగా నిలుస్తున్న మహిళా సంస్థలు నేటి యుగంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆనందపురం మండలం గంభీరంలోని హెూటల్ చందనలో ఏర్పాటు చేసిన విశాఖ మహిళ కో ఆపరేటివ్ సొసైటీ రజతోత్సవ సభకు మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హజరయ్యా రు. విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ యలమంచిలి ప్రసూనాంబ మంత్రి అచ్చెన్నాయుడు కి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లా డుతూ సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబ న, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి , విద్య, ఆరోగ్య రంగాల్లో మహిళా సంస్థలు దోహదం చేస్తాయని అన్నారు. మహిళల సాధికారతే నేటి వ్యవస్థను బలంగా మార్చగల శక్తి అని, మహిళల అభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. 25 ఏళ్ల క్రితం కేవలం 10 మంది మహిళ ఉద్యోగులతో ప్రారంభమైన మహిళా కో ఆపరేటివ్ సొసైటీ 10 బ్రాంచీలు, రూ.100 కోట్ల వ్యాపార టర్నోవర్ సాధించడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఆర్థిక విష యాల్లో మహిళలు అద్భుత ప్రతిభా కనబరుస్తు న్నారని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు స్వయం సమృద్ధి సాధించేలా ముద్ర రుణాలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందన్నా రు. చిన్న వ్యాపారులను ఆర్థికంగా నిలబెట్టడం లో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. మహిళల కోసం అన్న ఎన్టీఆర్ అనేక చట్టాలు, పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. ఆస్తిలో మహిళలకు సగం వాటా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు.. ఎన్టీఆర్ ఆలోచన నుంచి పుట్టినవేనన్నారు. 1995 సంవత్సరంలో ఇందుకోసం యాక్ట్ తీసుకురావడం వల్ల అనేక కో ఆపరేటివ్ బ్యాంకులు పోటీలో నిలదొక్కుకున్నాయని చెప్పారు. మహిళల నిజాయతీ, నిబద్ధతల కారణంగానే డ్వాక్రా విజయవంతం అయ్యిందని తెలిపారు. పాతికేళ్ల నుంచి మహిళల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న విశాఖ మహిళా కో ఆపరేటివ్ సొసైటీ యాజమాన్యానికి, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల శక్తిని వెలికి తీసే ప్రయత్నాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు.

# శ్రీ క్రిష్ణ చైతన్య మఠంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు



- మురిపాల గోపాలుడికి నృత్య నీరాజనం..
- అలరించిన చిన్నారుల కూచి పూడి నృత్యాలు
- స్వామివారికి ఊంజల్ సేవ, హరి భజనలు, సంకీర్తనలు

**విశాఖ కల్చరల్, పెన్ పవర్, ఆగస్టు 07:** విశాఖలోని శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ జంక్షన్ లోని శ్రీ క్రిష్ణ చైతన్య మఠంలో స్వామివారి ఆలయంలో ఆనంద మేళా నిర్వహిస్తున్నారు. జన్మష్టామి వేడుకల్లో భాగంగా చిన్నారులు స్వామివారికి నృత్య నీరాజనం సమర్పించారు. రూపా డాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు తమ నృత్యాలతో గోపాలుడిని కీర్తిస్తూ.. తన్మయత్వంతో కూచిపూడి నృత్యాలు చేశారు. మురిపాల గోపాల రారా క్రిష్ణా, జై జనార్ధనా, శ్రీ కరశుభకర, గణనాయకాయ, హరె క్రిష్ణ తదితర పాటలకు చిన్నారులు లయబద్ధంగా నృత్యాచేశారు. కుండ నృత్యాలు, బిందె నృత్యాలు, హారతి చేతబట్టి చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బృంత నృత్యాలతోపాటు సోలో డాన్సులు కూడా స్వామివారి పేరుతో చేసి రక్తికట్టించారు. జన్మాష్టమి వేడుకల కోసమే ప్రత్యేకంగా శిక్షణ పొందిన చిన్నారులు డాన్సు అధ్యాపకులు రూపా ఆధ్వర్యంలో చక్కటి ప్రతిభను కనబరిచి ఆహుతులకు వీనుల విందుని పంచారు. అంతకు ముందు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన ఫళ శయన ఊయలలో ప్రతిష్టింజేసి ఊంజల్ సేవ్ నిర్వహించి, హరి సంకీర్తనలతో భనలు చేశారు. హరే రామ హరే క్రిష్ణ.. క్రిష్ణ క్రిష్ణ హరే హరే అంటూ గోపాలుని స్థుతించారు. ఈ సందర్భంగా ఉత్తమ దాసు మాట్లాడుతూ, చిన్నారులు ఆ నంద గోపాలడిని కీర్తిస్తూ చేసిన నృత్యాలు చేయడం.. అందునా స్వామివారి సన్నిధిలో నృత్య నీరాజనం సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారులు ఈ కూచిపూడిలో మరింత శిక్షణ పొంది మరిన్ని ప్రదర్శనలు ఇవ్వడంతో గోపాలడిపేరుతో అన్ని వేదికలపైనా నృత్యాలు చేసి స్వామి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులకు సర్టిఫికేట్లను, షీల్డులను, స్వామివారి ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు అనీల్, స్వామివారి దాసుడుఈశ్వర్రావు, అధిక సంఖ్యలో భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదివాసి దినోత్సవం - విద్యార్ధులకు పోటీలు



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఆగష్టు 7 :** ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం, వక్తృత్వం పోటీలను గిరిమిత్ర సమావేశ మందిరంలో గురువారం ఐటిడిఏ అధికారులు నిర్వహించారు. పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పోటీలను పరిశీలించారు. "గిరిజన సంస్కృతి - సంప్రదాయాలు" ఇతి వృత్తంగా పోటీలను నిర్వహించారు . వీటిలో గెలుపొందిన విజేతలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆర్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం: యూకో బ్యాంక్ చీఫ్ మేనేజర్





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 7:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని యూకో బ్యాంక్ విశాఖపట్నం చీఫ్ మేనేజర్ డి. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి ప్రభుత్వ బీమా మరియు పెన్షన్ పథకాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ పాలసీల ద్వారా ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగినా కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని, బీమా పాలసీ యాజమానికి ఏదైనా జరిగితే నామినీ వ్యక్తి బ్యాంకులోకి వచ్చి సులభంగా బీమా మొత్తాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే యూకో బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, బ్యాంకులో ఖాతా కలిగిన సుమారు 4000 మంది ఖాతాదారులు తమ ఆధార్, మొబైల్ నంబర్ మరియు ఇతర వ్యక్తిగత వివరాలు బ్యాంకుతో లింక్ చేయకపోవడం వల్ల, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు వారి ఖాతాల్లో జమ కావడంలేదని తెలిపారు. తక్షణమే సంబంధిత వివరాలు బ్యాంకులో నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అప్పల సూరి, యూకో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్, వెలుగు ఏపీఎం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి దూరం.. ఆన్లైన్ మోసాలపై జాగ్రత్తలు

జీకే వీధి ఎస్ఐ అప్పలసూరి





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం వద్ద గురువారం జీకే వీధి ఎస్ఐ అప్పలసూరి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆన్లైన్ మోసాలు, ఓటీపీ ద్వారా జరుగుతున్న మోసాలు, ఫోన్ కాల్స్ ద్వారా వచ్చే మత్తభేషజాలు వంటి వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా తమ వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఓటీపీలు చెప్పరాదని హితవు పలికారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మోటార్ వెహికల్ చట్ట నిబంధనలు, హెల్మెట్ తప్పనిసరి విధానం, డ్రైవింగ్ లైసెన్స్ అవసరంపై వివరంగా చర్చించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్లే ప్రాణాలు కాపాడుకోగలమని తెలిపారు. అంతేగాక, గంజాయి వాడకం, రవాణా, పండింపు లాంటి అక్రమ చర్యలపట్ల గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గంజాయిలో ఎవరైనా ఇన్వాల్వ్ అయితే పీడీ యాక్ట్ నమోదు చేసి, వారి ద్వారా సంపాదించిన ఆస్తులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. యువత గంజాయి బారిన పడకుండా, ఆరోగ్యంగా, భవిష్యత్తును నాశనం చేసుకోకుండా జీవించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏపీఓ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు.





- బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పుట్టినరోజు వేడుకలు
- అభినందనలు తెలిపిన యువమోర్చా అధ్యక్షుడు శ్రీనివాసరావు.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 07. పెన్ పవర్.** మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు. పార్టీ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మన్యం జిల్లాలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న బిజెపి పార్టీ ని జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి పల్లె పల్లె కు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ. ప్రజలుకు భరోసా కల్పిస్తూ మారు మూల గ్రామాల్లో కూడా. గిరిజన నియోజకవర్గాలలో కూడా బిజెపి బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తూ. ఎంతో మంది గిరిజన నాయకలును,సామాన్యమైన యువతను ప్రోస్తాహిస్తూ నాయకులుగా తయారు చేసి. పార్వతీపురం మన్యం జిల్లాలో ఈ రోజు బిజెపి పార్టీ అతి పెద్ద పార్టీ గా అవతరించింది అంటే దానికి కారణం ద్వారపురెడ్డి శ్రీనివాసరావు గారు. పార్టీ కార్యక్రమాలతో పాటుగా సామాజిక కార్యక్రమాలలో భక్తి కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటూ. పది మందికి సహాయం చేయడం. అన్నదానాలు చేయడం. తప్ప తనకంటూ నేటికి వేల మంది కార్యకర్తలను సంపాదించుకున్న ద్వారపురెడ్డి శ్రీనివాసరావు గురువారం నాడు పుట్టినరోజు జరుపుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు తీసుకున్న యవమోర్చ అధ్యక్షుడు సిరియాల శ్రీనివాసరావు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు అభిమానులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## బార్బర్ షాపులకు ఉచిత విద్యుత్తు ఆమోదంపై హర్షం

విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణుల అధ్యక్షులు నరవ పైడిరాజు

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 7 :** బుధవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో నాయీ బ్రాహ్మణ బార్బర్ షాప్లకు విద్యుత్తు 150 నుండి 200 యూనిట్లకు పెంచి ఉచితం విద్యుత్ గా ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలియజేయడం హర్షనీయమని నాయీ బ్రాహ్మణ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు నరవ పైడిరాజు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం 2019 సంవత్సరం ఫిబ్రవరి 6 జీవో నెం.15 ద్వారా బార్బర్ షాప్ కి ఉచిత విద్యుత్ ఇవ్వాలని నారా చంద్రబాబునాయుడు జీవో తెచ్చినప్పటికీ ఆ జీవోని పూర్తిగా అమలు చేయడంలో గత ప్రభుత్వము వైఫల్యం చెందిందని, ఆంధ్ర రాష్ట్రంలో కేవలం కొన్ని షాపులకు మాత్రమే 150 యూనిట్లు విద్యుత్ అందించడం జరిగిందని, గతంలో బార్బర్ షాపుకి విద్యుత్తు అందక అనేక ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. నేడు మంత్రి మండలి సమావేశంలో బార్బర్ షాపులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు 200 యూనిట్లకు పెంచి ఆమోదం తెలియజేయడం నాయీ బ్రాహ్మణ బార్బర్ షాప్ ల వారికి ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



ఈ ఉచిత విద్యుత్తు నాయీబ్రాహ్మణ సర్టిఫికెట్ ఉన్న వారికి మాత్రమే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా బార్బర్ షాప్ ఉన్న ప్రతి నాయీబ్రాహ్మణుడికి ఉచిత విద్యుత్తు అందేలాగా చూడాలని నరవ పైడిరాజు కోరారు. షాపులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని గత 25 సంవత్సరాలగా చేస్తున్న డిమాండు నేడు నెరవేరిందని, అంటే కూటమి ప్రభుత్వం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడుకి విద్యాశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కి బీసీ శాఖ మంత్రి సబితమ్మకి విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ పరంగా నాయి బ్రాహ్మణ దృష్టిలో పెట్టుకుని, 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, విశాఖ జిల్లా అధ్యక్షులు నరవ పైడిరాజు పేర్కొన్నారు.

## నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయండి కెజిఆర్



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 07:** తుంగలాం గ్రామ రైతులు తమ భూములు కోల్పోయి, కనీసం పెరిగిన కుటుంబాల కోసం, పశువుల సంరక్షణ కొరకు నిర్వాసితుల కుటుంబాలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత ఎన్నో సంవత్సరాలనుండి ప్రభుత్వాన్ని అడుగగా, 30 ఎకరాల భూమిని కేటాయించారు. తరువాత అందులో 15 ఎకరాలను చుక్కవానిపాలెం నిర్వాసితులు కేటాయించారు .మిగిలిన 15 ఎకరాలలో ప్లాట్లుగా విభజించి నిర్వాసిత రైతుకుటుంబాలకు కేటాయించాలని గాజువాక తహసీల్దార్ ఏకి వినతిపత్రం 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి , ఏపీ ఐ ఐ సినిర్వాసితుల సంఘం ప్రెసిడెంట్ నావన సింహాచలం అందజేశారు.

## పెందుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ముమ్మన సతీష్ కుమార్



**పెందుర్తి, పెన్ పవర్, ఆగష్టు 7 :** స్థానిక పెందుర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ముమ్మన సతీష్ కుమార్ నియమితులయ్యారు. పెందుర్తి 95వ వార్డు పొర్లపాలెం గ్రామానికి చెందిన మమ్మల్ని సతీష్ కుమార్ కి మార్కెటింగ్ డైరెక్టర్ గా పదవి దక్కింది, జనసేన పార్టీ ఆవిర్భం నుంచి కార్యకర్తగా ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. గత ఎలక్షన్ టైంలో ఉత్తరాంధ్ర పరిధిలో ఎలక్షన్ కమిటీ మెంబర్ జనసేన పార్టీకి పనిచేసి ఉన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు, ఈ సందర్భంగా పదవిలో నియమించినందుకు ముమ్మన సతీష్ కుమార్, పెందుర్తి, జనసేన పార్టీ, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. నిబద్ధతతో నిష్పక్షపాతంగా జనసేన పార్టీలో పని చేస్తున్నటువంటి వారికి ఎప్పుడూ ప్రాధాన్యతనిస్తూ వారికి అన్నివేళలా అండగా ఉంటున్న ఎమ్మెల్యే రమేష్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అనేక చేపడుతుందని, వాటిని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ల ను కోరారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి










- ఫిషింగ్ హార్బర్ సమీపంలో స్క్రాప్ దుకాణంలో ఘోర ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు
- డొమెస్టిక్ సిలిండర్లను వాణిజ్య పనులకు ఉపయోగిస్తున్నా చర్యలు చేపట్టని అధికారులు

**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 7:** విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ సమీపంలో బుధవారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. స్క్రాప్ దుకాణంలో వెల్డింగ్ పనుల కోసం ఉపయోగిస్తున్న గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా పేలడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.
పేలుడు తీవ్రతతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. కొన్నిటిని గుర్తించలేనంతగా విపరీతంగా దెబ్బతిన్నాయని తెలుస్తోంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు,ఫైర్ సిబ్బంది, రెస్క్యూ బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.
ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.వెల్డింగ్ పనుల్లో వినియోగించే సిలిండర్ లోపమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.
ఈ ఘటనతో ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. మృతుల కుటుంబాలకు పోలీసు శాఖ ప్రాథమిక సమాచారం అందజేసింది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 7 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కార్పొరేటర్ రాపర్తి కన్నాని, ముల్లి ముత్యాలనాయుడుని, దాడి వెంకట రమేష్ ని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్లు గల్లా చిన్న, శరగడం రాజశేఖర్ మరియు బొమ్మిడి రమణ పాల్గొన్నారు.

## వి ఎం ఆర్ డి ఎ స్పోర్ట్ మీట్ క్రీడాకారుల జెర్సీ ఆవిష్కరణ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 7 :**వీఎమ్ఆర్డిఏ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరిం చుకొని నిర్వహిస్తున్న ఉద్యోగుల కోసం ప్రత్యేకం గా నిర్వహిస్తున్న క్రీడా ఉత్సవం (స్పోర్ట్స్ మీట్) కు సంబంధించిన క్రీడాకారులు ధరించే జెర్సీ (టీ షర్ట్) లను వీఎమ్ఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్, గురువా రం ఉదయం సమావేశమందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భం గా వారిద్దరూ మాట్లాడుతూ ఈ క్రీడా ఉత్సవం ఈ నెల 9 న ప్రారంభించటం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ ఉత్సవం లో వీఎమ్ఆర్డిఏ ఉద్యోగులు అందరూ పాల్గొంటున్నారని తెలిపారు. క్రీడా ఉత్సవంలో భాగంగా క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్,బాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని ,వీటిలో వీఎమ్ఆర్డి ఏ లో అన్ని విభాగాల నుంచి సుమారు 200 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని వెల్లడిం చారు. ఉద్యోగులకు ఆట విడుపుగా ఈ తరహా లో క్రీడా ఉత్సవం నిర్వహించటం వల్ల వారంతా మరింత ఉత్సాహంగా పని చేస్తారని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీకృష్ణ వీఎమ్ఆర్డిఏఉద్యోగుల సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర రావు,రవికుమార్, ప్రసాద్, హేమం త్, ఈశ్వరరావు, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వై గొంది పల్లి గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ సిగ్నల్ సమస్యలు

- ప్రజలు ఆందోళనలో



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అగస్ట్ 7:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం,జీకే వీధి పంచాయతీ వై.గొంది పల్లి గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన బిఎస్ఎన్ఎల్ టవర్ నుంచి ఇప్పటికీ సరైన మొబైల్ సిగ్నల్ అందక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ చేయాల్సిన అవసరం వచ్చినా సిగ్నల్ లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామస్తులు పలుమార్లు బిఎస్ఎన్ఎల్ అధికారులకు సమస్యను తెలియజేశారని, అయితే ఇప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టవర్ నిర్మాణం పూర్తై మూడేళ్లు గడిచినా కూడా సిగ్నల్ స్థిరంగా ఉండకపోవడం, సాధారణ 4జి ఫోన్లకు సిగ్నల్ రాకపోవడం ముఖ్య సమస్యగా మారింది. ఇటీవల మార్కెట్ లో వచ్చిన కొన్ని 5జి ఫోన్లకు మాత్రమే కొంత మేరకు సిగ్నల్ అందుతున్నదని గ్రామస్థులు తెలిపారు.ఈ విషయంపై స్పందించిన మాజీ వాలంటరీ పి. భీమరాజు మాట్లాడుతూ, "వై గొంది పల్లి గ్రామాన్ని పరిసర గ్రామాల ప్రజలు కూడా ఉపయోగించే బిఎస్ఎన్ఎల్ టవర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల వినియోగదారులు బాగా ఇబ్బంది పడుతున్నారు. అందరు ఫోన్లకు సరైన సిగ్నల్ అందేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని కోరారు.ప్రముఖ ప్రజాప్రతినిధులు, టెలికాం శాఖ అధికారులు ఈ విషయంపై త్వరగా స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 7 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయ వైదిక సిబ్బంది, ఆలయ అధికారుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా స్వర్ణ పుష్పార్చన జరిగింది. ఈ పుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సింహాచలం పుణ్య క్షేత్రములో దేవస్థానం వేదపండితుల వేదమంత్రాలు, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామునే సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి, వేద మంత్రాలు, నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## జీకే వీధిలో తెలుగుదేశం పార్టీ మండల కార్యవర్గ సమావేశం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 7:**ఆదివాసీ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గూడెం కొత్తవీధి మండలంలో తెలుగుదేశం పార్టీ మండల బాడీ అత్యవసర సమావేశం గురువారం నిర్వహించారు. మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, టీడీపీ మాజీ అధ్యక్షులు కొర్ర బలరాం, మండల క్లస్టర్ వడేలా పాండురాజు, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముక్కలి మహేష్, సీనియర్ నాయకులు వండలం బాలయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు కాకూరి వెంకటరమణ, ముర్ల నారాయణరావు,కె. కుమ్మరస్వామి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శులు జి. నాగేష్, ఎం.వి.వి. ప్రసాద్, ఎం. రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు డి. గోవింద్, మామిడి రాంబాబు (ప్రధాన కార్యదర్శి), యూనిట్ ఇన్ చార్జీ ఎం. భూపతి, మామిడి నాగేంద్ర (మాజీ ప్రధాన కార్యదర్శి), మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు, కొర్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో 16 పంచాయితీల గ్రామ కమిటీ అధ్యక్షులు, మండల బాడీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని ఆదివాసీ హక్కుల పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యంగా పలు విషయాలపై చర్చించారు.

## అధికారులు నిర్లక్ష్యనికి మంజూరు కాని పెన్షన్.

**దరఖాస్తులు ఇచ్చిన పట్టించుకోని సచివాలయం సిబ్బంది.**



**అరకులోయ పెన్ పవర్ 7 :**అరకులోయ మండలంలోని బస్కి పంచాయితీ దేవరపల్లి గ్రామానికి చెందిన బాకా సుందరమ్మ( 49) వితంతువు దరఖాస్తు చేసిన పెన్షన్ రావడంలేదు.తన భర్త అయిన బాకా గోపన్న మరణించడంతో వితంతువు పింఛన్ల కోసం బస్కి గ్రామ సచివాలయంలో అనేక సార్లు దరఖాస్తులు చేసిన అధికారులు ఎవరు కుడా పట్టించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.పింఛను కోసం ప్రభుత్వ కార్యాలయాలకు పలుమార్లు దరఖాస్తులు ఇచ్చిరేపు, మాపు పెన్షన్ వస్తాదని ఎదురు చూస్తూనే ఉన్నారు.రెండేళ్ళు కావస్తున్నా పింఛను మంజూరు కాలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.దరఖాస్తులు పక్కన పెట్టి అడిగితే పొంతన లేని సమాధానం చెపుతున్నారని ఆమె తెలిపారు.ఎంపిడిఓ కు కుడా పిర్యాదు చేసిన కనీసం పట్టించుకోవడం లేదు, మండలాధికారులే సమస్యలు పరిష్కరించకపోతే మరి ఎవరు పరిష్కరిస్తారని ఆమె అన్నారు.తన భర్త కు వచ్చే పెన్షన్ పై భార్య భర్తలు ఆధారపడి జీవనం గడిపేవారని,భర్త చనిపోయాక పింఛన్ ఆగిపోయింది.దీంతో ఆమె కొత్త పెన్షన్ కు దరఖాస్తు పెట్టడం జరిగిందని అధికారులు నిర్లక్ష్యం కారణంగా పెన్షన్ మంజూరు కాలేదని ఆమె అన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి పెన్షన్ మంజూరు చేసి అందుకోవాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆమె అన్నారు.

## శ్రీ స్వామివారి అన్న ప్రసాదానికి లక్ష రూపాయలు విరాళం




**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 7 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో విశాఖ జిల్లా, పెద్దగంట్యాడకు చెందిన సంపంగి ఈశ్వరరావు దంపతులు స్వామివారి దేవస్థానంలో నిత్య అన్న ప్రసాద సేవకు విశేషంగా తోడ్పడుతూ, రూ.లక్ష రూపాయల చెక్కు రూపంలో ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి వెంకటేశ్వరరావు, సీనియర్ సహాయకులు సూర్యనారాయణకు అందజేశారు. ఇందుపై వచ్చే వడ్డీతో దాత కోరిన వారి పేరిట సంవత్సరంలో ఒక రోజు స్వామివారి నిత్య అన్న ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేయాలని కోరిక వ్యక్తం చేశారు. దాతలకు స్వామివారి దర్శనం అనంతరం, ఆలయ పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధరావు దాతల గొప్ప మనస్సును ప్రశంసిస్తూ, వారి సేవాభావం ఇతర భక్తులకు ఆదర్శంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 7 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం, ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసి ంహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

- తాగునీటి ఎద్దడి దృశ్య వార్డులో పలు ప్రాంతాలలో పర్యటించిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 7:** తీవ్రవర్షభావ ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటడంతో ప్రజలు తాగునీటికి పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తీవ్ర ఎండలు వర్షాభావం వెరసి భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్వెల్స్ పనిచేయక తాగునీరు వాడుకకు అవసరమైన నీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ దృష్టికి పలు సంఘాల నాయకులు ఫిర్యాదులు దీని స్పందించిన కార్పొరేటర్ లక్ష్మివారం వాటిలోని వెన్ను దుర్గ నగర్ పాండురంగాపురం పలు ప్రాంతాల్లో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలనుతెలుసుకున్నారు. స్పందించిన కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ, వాటర్ వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్ పిలిపించి త్వరగా రిపేర్ చేయించాలని ఆదేశించారు. వార్డులో ఉన్న తాగునీటి సమస్యను స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వడిసెల శ్రీను, గురుమూర్తి చందక లక్ష్మి మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీలకు న్యాయం చేసేందుకు షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం తీసుకురావాలి

- రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 7:** షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసులకు శత శాతం ఉద్యోగాలు కల్పించే జి.ఓ.ఎం.ఎస్.నెం 3 స్థానంలో ప్రత్యేక ఉద్యోగ నియామకాల చట్టాన్ని తీసుకురావాలని రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివాసీల మనుగడ, సమగ్రత మరియు గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాడేరు పర్యటనకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని సోమేశ్ కుమార్ కోరారు. 2024 ఎన్నికల సమయంలో అరకులో నూరు శాతం ఉద్యోగాలు ఆదివాసులకే కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశంలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పినప్పటికీ, తాజాగా విడుదలైన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌లో మాత్రం 100 శాతం ఉద్యోగాలు ఆదివాసులకు కేటాయించకపోవడం నిరాశ కలిగించిందని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసులకు ప్రత్యేక రక్షణ కల్పించాలని పేర్కొన్న ఆయన, ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఈ భద్రతలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జి.ఓ.ఎం.ఎస్.నెం 3 ద్వారా 100 శాతం రిజర్వేషన్ రాజ్యాంగబద్ధంగా సాధ్యం కాకపోవచ్చని పేర్కొన్నప్పటికీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త చట్టం తీసుకువచ్చి ఆదివాసులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ తీర్పు వల్ల షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాస్టీతరుల వలసల ప్రవాహం పెరిగి, స్థానిక ఆదివాసుల భూములు, జీవన విధానాలు, సంప్రదాయాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే, ఆదివాసుల సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారతలకు పెద్దసందర్భంగా ఉన్న ఉద్యోగావకాశాలు నష్టపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఐదవ షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక నియామకాల చట్టాన్ని రెగ్యులేషన్ యాక్ట్ రూపంలో తేవడం ద్వారా ఆదివాసీల మనుగడ, గౌరవం, హక్కులు కాపాడాలనే డిమాండ్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి," అని సోమేశ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వం న్యాయపరంగా మార్గాలను అన్వేషించి, షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసులకు న్యాయం చేయాలని, వారి హక్కులు, భద్రతలు రాజ్యాంగబద్ధంగా పునరుద్ధరించాలని కోరారు.

# ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్, స్పెషల్ డిఎస్సీ, ప్రకటన చేయాలి.

- ఆదివాసీ గిరిజన సంఘం.



**అరకులోయ పెన్ పవర్ 7 :** అరకులోయ మండలం బొండం కొత్త వలసలో గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం జెండా ఆవిష్కరణ మండల నాయకులు టి జోషి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి గత్తుం బుజ్జి బాబు గురువారం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని నిరసన చేపట్టారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీ హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1 నుండి 9 వరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని వారోత్సవాలుగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో 1/70 చట్టం, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసులకు ఇచ్చిన వంద శాతం రిజర్వేషన్ హామీ అమలుకై 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియమాల చట్టం ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ పై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. అల్లూరి జిల్లాలో అనంతగిరి, చింతపల్లి మండలాల్లో పెదకోట, గుజ్జలి, చిట్టంపాడు, ఎర్రవరం ప్రాంతాల్లో ఆదానీ, నవయుగ ప్రవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతుల జీఓ 51 తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అరకు మండలం మజ్జి వలస ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జి. సత్యరావు, టి దేవరాజు టి సంతోష్ మహేష్ జి రామన్న టి సీతారాం పల్లవి, దేవి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి

- ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం అభ్యర్థన.
- గవర్నమెంట్ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి జి వి ఆర్ నాయుడు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 7 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గానికి రైల్వే శాఖ దీర్ఘకాలంగా మద్దతు ఇచ్చినందుకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మా ఉమ్మడి ప్రయత్నాలు సబ్వేలు వంటి రంగాలలో గణనీయమైన పురోగతికి దారితీశాయి. రామ్మూర్తి పంతులుపేట అలసి 494 104 ఏరియా ఎల్సి492 మర్రిపాలెం ఎల్ సి 493 చందర్ నగర్ ఎల్లప్పవానిపాలెం సబ్వేస్ ఎ అండ్ ఎస్ ఎస్ ఐ/బి ఓల్డ్ గోపాలపట్నం, ఎల్ సి-491, అయితే, రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి మరియు ప్రజల ఫిర్యాదు లను పరిష్కరించడానికి తక్షణ శ్రద్ధ అవసర మయ్యే అనేక ఆందోళనలు ఇప్పటికీ ఉన్నాయి:

సింహాచలం రైల్వే స్టేషన్ అభివృద్ధి, ముఖ్యంగా కొత్తపాలేం, చందర్‌నగర్ మరియు నరవ నివాసి తులకు, యాక్సెసిబిలిటీని మెరుగుపరచడానికి స్టేషన్‌కు ఇరువైపులా అదనపు ప్రవేశ ద్వారాలు మరియు బుకింగ్ కౌంటర్లులి కోసం అభ్యర్థన. భవిష్యత్ వృద్ధికి అనుగుణంగా, స్టేషన్ వెనుక, స్పి-1ఎ మరియు ఎస్ ఎస్ వన్ ఈ/బి సమీపం లో పార్కింగ్ సౌకర్యాల విస్తరణ. %అ%రైల్వేలు లేదా జీవీఎంసీ రోడ్డు నిర్మాణం మరియు బాజీ జంక్షన్ నుండి %ాజ% కాలనీ మీదుగా సదరం అప్పల నాయుడు శ్మశాన వాటిక వెనుక, సింహాచలం రైల్వే స్టేషన్ మీదుగా సింహాచలం నార్త్ రైల్వే స్టేషన్ వరకు, ఖాళీగా ఉన్న రైల్వే భూమిని ఉపయోగించి రోడ్డు విస్తరణ. సింహాచలం రైల్వే స్టేషన్ యాక్సెస్ రోడ్డును వెడల్పు చేయడం మరియు విస్తరించడం, ప్రక్కనే ఉన్న రైల్వే భూమిని ఉపయోగించడం, ప్రయాణీకులకు మరియు ఉద్యోగులకు ప్రాప్యతను సులభతరం చేయడం, ప్రజా రవాణాను మెరుగుపరచడం మరియు రైల్వే స్టేషన్ నుండి రైల్వే ఎలక్ట్రికల్ షెడ్ మరియు నార్త్ ఎక్స్‌టెన్షన్ వరకు ట్రాఫిక్ రద్దీని తగ్గించడం. బాజీ జంక్షన్ నుండి సింహా చలం రైల్వే స్టేషన్ మీదుగా సింహాచలం ఉత్తర రైల్వే స్టేషన్ వరకు ప్రస్తుత రైల్వే భూమిలో 15 నుండి 20 మీటర్ల వెడల్పు గల కొత్త రహదారి ఏర్పాటు కోసం విఎమ్ఆర్డిఏ విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో పైన పేర్కొన్నది ప్రతిపాదిం చబడింది. చాకలిగెడ్డ అండర్‌పాస్ యాక్సెస్‌లి దయానందనగర్, చాకలిగెడ్డ మరియు ముత్య మాంబ కాలనీ నివాసితులు పాఠశాలలు మరియు ఆసుపత్రులు వంటి ముఖ్యమైన ప్రయోజనాల కోసం రైల్వే ట్రాక్‌లను దాటేటప్పు డు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. సురక్షి తమైన పాదచారుల ప్రాప్యతను నిర్ధారించడాని కి, మేము వీటిని పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాము: సమీపంలోని ఏడు-స్పాన్ వెంట్లలో 1 వెంట్‌ను ఉపయోగించడం ద్వారా కొత్త సబ్‌వే (అండర్ పాసేజ్) వంతెన, లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం లేదా. కొత్త అండర్‌పాస్ లేదా సబ్‌వేను మంజూరు చేయడం సంఘ టనల చరిత్ర మరియు పాఠశాల పిల్లలు, రోగులు మరియు రోజువారీ కూలీ కార్మికులకు ఈ మార్గం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, సురక్షితమైన పాదచారుల ప్రాప్య తను నిర్ధారించడానికి, స్థానిక ప్రజలు ప్రమా దాలను మరియు ట్రాక్ క్రాసింగ్‌లను నివారిం చడానికి ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని మేము దయచేసి అభ్యర్థిస్తున్నాము. శ్యామ్ నగర్ కాలనీ నివాసితులకు మరియు సందర్శకులకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి , రైల్వే కార్యక లాపాలను ఆటంకం లెకుండా చూసుకోవడానికి లినావల్ క్వార్టర్స్ కాంపౌండ్ వాల్ వెంబడి రోడ్డు నిర్మించడానికి అనుమతి కోరుతున్నాం. అదన పు మౌలిక సదుపాయాల అభ్యర్థనలు వెంకటాపురం రైల్వే అండర్‌పాస్ కింద సిసి రోడ్డు: లి గ్రామస్తులకు ప్రయోజనం చేకూర్చడానికి మరియు సురక్షితమైన కనెక్టివిటీని నిర్ధారించ డానికి అండర్‌పాస్ కింద సిమెంట్ రోడ్డును నిర్మించడానికి అనుమతి (రెండు వైపులా ఇప్పటికే రాష్ట్ర నిధులతో పూర్తయింది). వి ఎం ఆర్ డి ఏవైజాగ్ మాస్టర్ ప్లాన్‌లో, ఎన్ హెచ్-16 కారిడార్‌ను అనుసరించి, బాజీ జంక్షన్ నుండి కాకాని నగర్ మరియు విమన్ నగర్ మీదుగా విమానాశ్రయానికి వెళ్లే రహదారిని 15 నుండి 20 మీటర్ల వెడల్పు గల రహదారిగా అభివృద్ధి చేయాలని మేము ప్రతిపాదిస్తున్నాము. ఈ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను సమీక్షించ డానికి స్థల తనిఖీ చేయాలని నేను దయచేసి అభ్యర్థిస్తున్నాను. మీ సకాలంలో చర్య విశాఖ పశ్చిమ ప్రజల జీవన నాణ్యతను బాగా మెరుగుపరుస్తుంది.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి వారోత్సవాలు.





గిరిజన సంక్షేమ బాలికున్నత ఆశ్రమ పాఠశాల.పి ఆమిటి

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 07 పెన్ పవర్.** మండలంలో గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల పి ఆమిటి. ప్రధానోపాధ్యాయురాలు బి.లక్ష్మి ఆధ్వర్యంలో గురువారం నాడు ముందస్తు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఈనెల తొమ్మిది న జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవం లో భాగంగా ఈ వేడుకలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థినిలు సాంప్రదాయాలను వివిధ రకాల వేషధారణలో నృత్యాలు చేసి అందరికీ ఆకట్టుకున్నాయని అన్నారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుందని ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం మా జి,టి,డబ్ల్యూ,ఏహెచ్,ఎస్. పిఆమిటి పాఠశాలలో విద్యార్థినిలతో కలిసి ఘనంగా జరుపుకొంటామని. అలాగే ఆదివాసీల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించడం, సాంస్కృతి సాంప్రదాయాలను నిర్వహించడం ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఈ ఉత్సవాలు జరుపుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు. పిడి, బాలాజీ మాట్లాడుతూ. ప్రపంచ ఆదివాసి దినోత్సవ పండగను ప్రతిఏటా జరుపుకుంటామని ఇందులో భాగంగా గిరిజన సాంప్రదాయాలను ఈ ప్రాంతంలో జరుపుకునే కందికొత్తలు, సనపలు, విత్తనం పండగ, కొండెం కొత్త, టెంకకొత్తలు ఇలా అనేక పండగల గురించి గుర్తు చేశారు. మన సాంస్కృతి సాంప్రదాయాలు ఏ స్థాయికి వెళ్లిన మరువకూడదని ఆయన విద్యార్థినులకు చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైల్వే డిఆర్ఎంను కలిసిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**మౌలిక సదుపాయాలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం అభ్యర్థన**

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 7 :** విశాఖపట్నం, తూర్పు కోస్ట్ రైల్వే డిఆర్ఎంను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెథకం శెట్టి గణబాబు కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కోసం అభ్యర్థించారు. నియోజకవర్గానికి రైల్వే శాఖ దీర్ఘకాలంగా మద్దతు ఇచ్చినందుకు నేను కృతజ్ఞతలు తెలిపారు. మా ఉమ్మడి ప్రయత్నాలు సబ్వేలు వంటి రంగాలలో గణనీయమైన పురోగతికి దారితీశాయని అన్నారు.

రామ్మూర్తి పంతులుపేట, 104 ఏరియా, మరిపాలెం, చంద్రనగర్, ఎల్లపువానిపాలెం సబ్వే, ఓల్డ్ గోపాల పట్నం ఏరియాలో రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి మరియు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి తక్షణ శ్రద్ధ అవసరమయ్యే అనేక ఆందోళనలు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు.

సింహాచలం రైల్వే స్టేషన్ అభివృద్ధి, ముఖ్యంగా కొత్తపాలెం, చందర్‌నగర్ మరియు నరవ నివాసితులకు, యాక్సెసిబిలిటీని మెరుగుపరచడానికి స్టేషన్‌కు ఇరువైపులా అదనపు ప్రవేశ ద్వారాలు మరియు బుకింగ్ కౌంటర్లు కోసం అభ్యర్థించారు. భవిష్యత్ వృద్ధికి అనుగుణంగా, స్టేషన్ వెనుక, ఎస్పీ-1%ూ% మరియు ఎస్ ఎస్ 1ఇ/బి సమీపంలో పార్కింగ్ సౌకర్యాల విస్తరణ, రైల్వేలు లేదా జీవీఎంసీ రోడ్డు నిర్మాణం మరియు బాజీ జంక్షన్ నుండి ఎస్సీ కాలనీ మీదుగా, సదరంఅప్పలనాయుడు శ్మశాన వాటిక వెనుక, సింహాచలం రైల్వే స్టేషన్ మీదుగా సింహాచలం నార్త్ రైల్వే స్టేషన్ వరకు, ఖాళీగా ఉన్న రైల్వే భూమిని ఉపయోగించి రోడ్డు విస్తరణ, సింహాచలం రైల్వే స్టేషన్ యాక్సెస్ రోడ్డును వెడల్పు చేయడం, విస్తరించడం, ప్రక్కనే ఉన్న రైల్వే భూమిని ఉపయోగించడం, ప్రయాణీకులకు మరియు ఉద్యోగులకు ప్రాప్యతను సులభతరం చేయడం, ప్రజా రవాణాను మెరుగుపరచడం మరియు రైల్వే స్టేషన్ నుండి రైల్వే ఎలక్ట్రికల్ షెడ్ మరియు నార్త్ ఎక్స్‌టెన్షన్ వరకు ట్రాఫిక్ రద్దీని తగ్గించడం కోసం,

బాజీ జంక్షన్ నుండి సింహాచలం రైల్వే స్టేషన్ మీదుగా సింహాచలం ఉత్తర రైల్వే స్టేషన్ వరకు ప్రస్తుత రైల్వే భూమిలో 15 నుండి 20 మీటర్ల వెడల్పు గల కొత్త రహదారి ఏర్పాటు కోసం వి.ఎం.ఆర్.డి.ఏ విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో పైన పేర్కొన్నది ప్రతిపాదించబడిందని తెలిపారు. చాకలిగెడ్డ అండర్‌పాస్ యాక్సెస్, దయానందనగర్, చాకలిగెడ్డ మరియు ముత్యమాంబ కాలనీ నివాసితులు పాఠశాలలు మరియు ఆసుపత్రులు వంటి ముఖ్యమైన ప్రయోజనాల కోసం రైల్వే ట్రాక్‌లను దాటేటప్పుడు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. సురక్షితమైన పాదచారుల ప్రాప్యతను నిర్ధారించడానికి, మేము వీటిని పరిగణనలోకి తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాము. సమీపంలోని ఏడు-స్పాన్ వెంట్లలో 1 వెంట్‌ను ఉపయోగించడం ద్వారా కొత్త సబ్‌వే (అండర్ పాసేజ్) వంతెన,

లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబి) నిర్మాణం

లేదా, కొత్త అండర్‌పాస్ లేదా సబ్‌వేను మంజూరు చేయడం, సంఘటనల చరిత్ర మరియు పాఠశాల పిల్లలు, రోగులు మరియు రోజువారీ కూలీ కార్మికులకు ఈ మార్గం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, సురక్షితమైన పాదచారుల ప్రాప్యతను నిర్ధారించడానికి, స్థానిక ప్రజలు ప్రమాదాలను మరియు ట్రాక్ క్రాసింగ్‌లను నివారించడానికి ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని మేము దయచేసి అభ్యర్థిస్తున్నాము. శ్యామ్ నగర్ కాలనీ నివాసితులకు మరియు సందర్శకులకు కనెక్టివిటీని మెరుగుపరచడానికి , రైల్వే కార్యకలాపాలను ఆటంకం లెకుండా చూసుకోవడానికి నావల్ క్వార్టర్స్ కాంపౌండ్ వాల్ వెంబడి రోడ్డు నిర్మించడానికి అనుమతి కోరారు. అదనపు మౌలిక సదుపాయాల అభ్యర్థనలు, వెంకటాపురం రైల్వే అండర్‌పాస్ కింద సిసి రోడ్డు, గ్రామస్తులకు ప్రయోజనం చేకూర్చడానికి మరియు సురక్షితమైన కనెక్టివిటీని నిర్ధారించడానికి అండర్‌పాస్ కింద సిమెంట్ రోడ్డును నిర్మించడానికి అనుమతి రెండు వైపులా ఇప్పటికే రాష్ట్ర నిధులతో పూర్తయిందని తెలిపారు. విఎంఆర్డిఏ వైజాగ్ మాస్టర్ ప్లాన్‌లో, ఎన్ హెచ్ -16 కారిడార్‌ను అనుసరించి, బాజీ జంక్షన్ నుండి కాకాని నగర్ మరియు విమన్ నగర్ మీదుగా విమానాశ్రయానికి వెళ్లే రహదారిని 15 నుండి 20 మీటర్ల వెడల్పు గల రహదారిగా అభివృద్ధి చేయాలని మేము ప్రతిపాదిస్తున్నాము. ఈ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను సమీక్షించడానికి స్థల తనిఖీ చేయాలని నేను దయచేసి అభ్యర్థిస్తున్నాను. మీ సకాలంలో చర్య విశాఖ పశ్చిమ ప్రజల జీవన నాణ్యతను బాగా మెరుగుపరుస్తున్నారని ఆశిస్తున్నామని ఎమ్మెల్యే గణబాబు ధన్యవాదములు తెలిపారు.



# తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహణ - ప్రాజెక్ట్ స్థాయిలో అవగాహన కార్యక్రమం




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సిడిపిఓ శ్రీమతి సిహెచ్. ఝాన్సీ భాయి గారి ఆదేశాల మేరకు ప్రాజెక్టు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఆగస్టు 7న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డకు ముర్రిపాలు మొదటి టీకాగా భావించబడతాయని, ఇవి బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని, తల్లి-బిడ్డల మధ్య బంధాన్ని బలపరిచేలా చేస్తాయని వివరించారు. అంతేకాకుండా తల్లిపాల వల్ల తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని, అధిక రక్తస్రావం నియంత్రితమవుతుందని, తల్లిపాల ద్వారా బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం పొందుతుందని నిపుణులు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు డి. వలసమ్మ, డి. మోహిని, ఎం. మాలతి, వెలుగు సభ్యులు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొని, తల్లిపాల ఉపయోగాలపై తల్లులకు వివరణలు ఇచ్చారు. స్థానికుల నుండి మంచి స్పందన లభించింది.

# చేనేత కళాకారులకు జిల్లా కలెక్టర్ ఆత్మీయ సత్కారం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్టణం, ఆగస్టు 07 :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొ ని జిల్లాకు చెందిన చేనేత కళాకారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆత్మీయంగా సత్కరించారు. చేనేత కళకారులు కె. చినబా బు, చంద్రరావు, బంగారు, ఆనందరావు, చేనేత, జౌళి శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్లో గురువారం సాయం త్రం మర్యాదపూర్వకంగా కలవగా కలెక్టర్ వారికి చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, దుశ్శాలువాలతో సన్మానించారు. జ్ఞాపికలను బహూకరించారు.

ఈ క్రమంలో కళాకారులు కూడా కలెక్టర్ కు కృతజ్ఞత తెలుపుతూ చేనేత వస్త్రాలను అందజేసి సత్కరించారు. చేనేత, జౌళి శాఖ ఏడీ వి. పద్మ, డెవలప్మెంట్ పాల్గొన్నారు.

# గ్రీన్ ఆంధ్రా సమ్మిట్ 2025 లో జీవీఎంసీ ,

- ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ హరిత అభివృద్ధిపై అవగాహన ఒప్పందం
- ఆంధ్ర జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 7 :** విజయవాడలో జరిగిన గ్రీన్ ఆంధ్ర సమ్మిట్ 2025 లో 'గ్రీన్ క్రూసేడ్' కార్యక్రమం సిఐఐ, ఐ జిబిసి సహకారంతో – హరిత అభివృద్ధి వైపు అడుగులుకు జీవీఎంసీ ఒప్పందం కుదుర్చుకుం దని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఆగస్టు 7, 2025న విజయవాడలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) – ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) నిర్వహించిన "గ్రీన్ ఆంధ్ర సమ్మిట్ 2025 కు జి.వి.యం.సి. కమిష నర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, పర్యవేక్షక ఇంజనీర్ కె .శ్రీనివాసరావు, హాజరయ్యారు.ఎం ఏ ఎన్ యు డి మంత్రి డాక్టర్ పి. నారాయణ, గోఏపీ ఎం ఏ %డ% యు డి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ , ఐ జి బి సి, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమ్మిట్‌లో, జీవీఎంసీ ప్రాజెక్టుల నుండి స్థిరమైన మౌలిక సదుపాయాలు మరియు హరిత అభివృద్ధిని ప్రోత్సహించడానికి సహకార ఫ్రేమ్ వర్క్ ను ఏర్పాటు చేయడానికి జీవీఎంసీమరియు ఐ జి బి సి, అవగాహన ఒప్పందంపై సంతకం చేయడమైనదని కమిషనర్ తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వార సామర్థ్య నిర్మాణాన్ని సులభతరం చేయడం, గ్రీన్ అసెస్‌మెంట్‌లను నిర్వహించడం మరియు గ్రీన్ రేటింగ్ వ్యవస్థలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకుందని. ఈ సహకారం ద్వారా, ఏపీ రాష్ట్ర%శీ% లో తక్కువ కార్బన్, వనరుల–సమ ర్థవంతమైన మరియు వాతావరణ–స్థితిస్థాపక వృద్ధిని సాధించాలనే లక్ష్యాన్నిముందుకు తీసుకెళ్లడానికి ఈ రెండు సంస్థలు ప్రయత్నిస్తు నాయన్నారు. ఈ అవగాహన ఒప్పందంతో పాటు,ఐ జి బి సి మార్గదర్శకత్వంలోని సి.ఐ.ఐ యొక్క 'గ్రీన్ క్రూసేడర్స్' ప్రోగ్రామ్ ద్వార జీవీఎం సీ10 భవనాలను 10 ప్రాజెక్టులుగా తీసుకుని గ్రీన్ భవనాలుగా మార్చడానికి జీవీఎంసీ ముంద డుగు వేసిందని, ఐ జి బి సి గ్రీన్ సిటీ కాన్ఫెడరే షన్ వారు నిర్వహించే నగర స్థాయి అంచనాలో పాల్గొని నమోదు చేయడానికి జీవీఎంసీ ముం దుకు అడుగులు వేసిందన్నా రు.ఈ సదస్సు లో, ఆంధ్రప్రదేశ్ యొక్క సుస్థిర అభివృద్ధికై ముఖ్యం గా"ఏపీకోసం గ్రీన్ సిటీస్, భవనాలు %డ% నెట్–జీరో ఫ్రేమ్‌వర్క్ ను" మరియు "ఇన్నోవేటివ్ %డ% సస్టైన బిల్ మెటీరియల్ %డ% సాంకేతికతలు" అనే రెండు అంశాలపై చర్చ జరిగిందన్నారు.

# ఆదివాసీల హక్కులకు కట్టుబడి ఉండాలని డిమాండ్

## జీకే వీధిలో వైసీపీ నేతల డిమాండ్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 7:**ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా జీకే వీధిలో జీకే వీధి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడికి పలు కీలక డిమాండ్లు వెలువరించారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలి.ఆదివాసులకు ప్రత్యేక డిఎస్సీ ప్రకటించాలి. పాడేరు మెడికల్ కాలేజీ, చింతపల్లి 100 పడకల ఆసుపత్రిలో అన్ని పోస్టులను స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేయాలి. మన్యంలోని ఎర్ర మట్టి, గ్రానైట్, బాక్సైట్ లాంటి మైనింగ్ ప్రాజెక్టులను తక్షణమే విరమించాలి.జీవో 3, 1/70 చట్టం పై చంద్రబాబు నాయుడు తమ వైఖరిని స్పష్టంగా ప్రకటించాలి.జిల్లా మరియు మండల హెడ్‌క్వార్టర్లలో రోడ్ల విస్తరణ కోర్టు ఆదేశాల ప్రకారం జరుగుతుంటే, చంద్రబాబు నాయకత్వంలోని నేతలు వాటిని అడ్డుకోవడం దారుణం అని మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి విరుద్ధంగా చంద్రబాబు నాయకత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు.



"ఆదివాసుల పట్ల మీకు నిజమైన ప్రేమ ఉంటే, పై డిమాండ్లపై స్పష్టమైన ప్రకటన చేసి ఈ గిరిజన గడ్డ మీద అడుగుపెట్టండి." అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్, ఎంపీపీ కుమారి, వైసీపీ ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు,నాయకులు పాతూను లక్ష్మణ్, కొర్ర బాబీ, పుష్ప,రామూర్తి, నారాయణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఏఐ ల్యాబ్స్ ప్రారంభోత్సవానికి లోకేష్కు ఆహ్వానం

**భీమిలి, పెన్ పవర్ ఆగస్టు 7.** ప్రముఖ ఐటీ కంపెనీ సెయింట్ విశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్న కృత్రి మ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ – ఏఐ) ల్యాబ్స్ కు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సి.ఎస్.ఆర్. కింద దశల వారీగా రూ. 8 కోట్ల ఖర్చుతో సెయిం ట్ కంపెనీ ఏఐ ల్యాబ్స్ నెలకొల్పడం ద్వారా విశాఖ జిల్లాలో 50 పాఠశాలల్లో 7 నుంచి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐసీటీ టూల్స్..ఎల్.ఓ.టి.. రోబోటిక్ కిట్స్ ద్వారా నాణ్యమైన డిజిటల్ విద్య అందుతుంది. వీటిలో 28 పాఠశాలలు ఒక్క భీమిలి నియోజక వర్గంలో ఉన్నాయి. 25 వేల మంది విద్యార్థులు. 200 మంది ఉపాధ్యాయులు దీని వల్ల లబ్ది పొందుతారని, కార్యక్రమ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు, యువనాయకుడు గంటా రవితేజ గురువారం అమరావతిలో లోకేష్ ను కలిసి ఆహ్వానించా, అందుకు ఆయన అంగీకరించా రు. ఆగస్టు 28 న ఏఐ ల్యాబ్స్ ను లోకేష్ ప్రారంభిస్తారని రవితేజ తెలిపారు. సెయింట్ చైర్మన్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి, భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొంటారని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర పుస్తకాన్ని రవితేజకు లోకేష్ అందజేశారు.



# బిడ్డను కోల్పోయిన తల్లి లక్ష్మిని పరామర్శించిన టిడిపి నేత గాబ్రియేలు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 6:** నర్సీపట్నం ఆస్పత్రి వద్ద బిడ్డను కోల్పోయి బస్సులో తన బిడ్డను ఒడిలో పెట్టుకుని చింతపల్లి వరకు వచ్చి అక్కడ నుంచి ఆటోలో జీకే వీధి వరకు అక్కడనుంచి ద్విచక్ర వాహనంలో చిన్న అగ్రహారం వరకు రక్తస్రావం అవుతున్న భరిస్తూ మృతి చెందిన తన బిడ్డను అగ్రహారం గ్రామం వరకు తీసుకువెళ్లిన వంతల లక్ష్మి రక్తహీనతతో బాధపడుతూ ఉండటంతో వైద్య బృందం, ఆదివాసీ సంఘ ఉపాధ్యాయులు నేతలు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె చింతపల్లి ఆసుపత్రి వద్ద చికిత్స పొందుతుంది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తుంది.ఆమెను గురువారం కూటమి ప్రజా ప్రతినిధులు కూటమి నేతలు పరామర్శించారు. ఇందులో భాగంగా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అరడ గాబ్రియేలు ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు రక్తం ఎక్కిస్తామని డాక్టర్లు తెలిపారని ఈ సందర్భంగా ఆయన మీడియాకు తెలిపారు.

# గార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.





**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 07. పెన్ పవర్:**మండలంలో గల గార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పాలకొండ డిఎస్పి,రాంబాబు ఈ సందర్భంగా.జెకె పాడు గ్రామంలో గార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు అనంతరం గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత,బాల్య వివాహాలు,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై,యువత చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలు వంటి అంశాలపై గ్రామస్తులకు యువతీ యువకులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట సి.ఐ శ్రీ హరి,ఎల్విన్పేట.ఎస్సై,శివప్ర సాద్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహణ






పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 7:**పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్. రసూల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1905లో జరిగిన స్వదేశీ ఉద్యమం గుర్తుగా ప్రతి సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవంగా పాటిస్తున్నట్లు తెలిపారు. దేశీయ వస్త్రాల ప్రాముఖ్యతను గుర్తించి, మనం చేనేత వస్త్రాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వాణిజ్య విభాగాధిపతి వి. శంకర్ రావు చేనేత పరిశ్రమ బ్రిటిష్ కాలంలో ఎదుర్కొన్న కష్టాలపై, మరియు నేటి తరంలో యువతలో చేనేతపై అవగాహన పెంపుదలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. దేశీ పరిశ్రమల సంరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా బీకాం విద్యార్థిని%-%విద్యార్థులను పాడేరు లోని ఆప్కో వస్త్రాలయం కు తీసుకువెళ్లి, అక్కడ చేనేత వస్త్రాల తయారీ ప్రక్రియను ప్రత్యక్షంగా చూపించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినీ–విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. చేనేతకు నూతన శక్తిని అందించేలా ఈ దినోత్సవం విద్యార్థుల్లో కంట్రీ – ఫస్ట్ భావనను కలిగించిందని నిర్వాహకులు తెలిపారు.

# ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాలలో పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

- ఏకలవ్యలో టీచింగ్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయుటకు.
- ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 07.**అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో టీచింగ్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయుటకు ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు ఏకలవ్య పాఠశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాటి వివరాల ప్రకారం.. ఈనెల 10వ తారీఖున పాఠశాలలో నిర్వహించు ఇంటర్వ్యూలో టీజీటీ పిఈటీ(మహిళా) – 1, టీజీటీ మ్యూజిక్ – 1, టీజీటీ ఆర్ట్ – 1, వార్డెన్ (మహిళ) – 1, పోస్టుల భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. టీచింగ్ పోస్టుల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని, ఇంటర్వ్యూలో అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని, సర్టిఫికెట్ ల పరిశీలన నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

# సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను పూర్తిస్థాయిలో ప్రారం భించేందుకు

గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలి: కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎం.పీ.భరత్ విన్నపం



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 7 :** కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ని గురువారం కలిసిన విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, విశాఖపట్నంలో సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కు సంబంధించి, విజయదశమి అక్టోబర్ 2, 2025 నాటికి జోన్ కార్యాలయం పూర్తి స్థాయిలో పని చేసేలా గెజిట్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతోకాలంగా ప్రత్యేక రైల్వే జోన్‌ను కోరుకుంటున్నారు. రాష్ట్రంలోనే ప్రధాన కార్యాలయం ఉండేలా చేయడం ద్వారా రైల్వే పరిపాలన మరింత సమర్థంగా జరిగే అవకాశం ఉందని ఎంపీ అభిప్రాయపడ్డారు.ఇది ప్రత్యేకిం చి ఉత్తర తీరప్రాంతాల అభివృద్ధికి దోహదపడు తుందని అన్నారు.ఈ సందర్భంగా విశాఖపట్నం నుండి మూడు కీలక రైలు మార్గాల అవసరాన్ని కూడా ఎంపీ శ్రీభరత్ ప్రస్తావించారు. తిరుపతికి రోజువారీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏర్పాటుతో భక్తులకు ప్రయాణం సులభమవుతుంది అని, అలాగే బెంగళూరుకు వందే భారత్ స్లీపర్ రైలు సాయం త్రం బయలుదేరేలా ఏర్పాటు చేస్తే ఉద్యోగులు, విద్యార్థులకు ఉపయోగపడుతుంది అని, మరోవైపు, విజయవాడ, గుంటూరు మీదుగా హైదరాబాద్‌కు రాత్రిపూట ఎక్స్‌ప్రెస్ రైలు ఉంటే అనేక జిల్లాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుం దని తెలిపారు.ఈ కొత్త రైలు మార్గాలు ప్రయాణ సౌలభ్యాన్ని పెంచడంతోపాటు, ప్రజల రోజువారీ ప్రయాణ అవసరాలకు తగిన పరిష్కారం లభించనున్నాయని ఎంపీ శ్రీభరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర రైల్వే శాఖ త్వరితగతంగా స్పందిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే చేతుల మీదగా స్వయం భూ విఘ్నేశ్వర సన్నిధిలో నవరాత్రి ఉత్సవ రాట ముహూర్తం.





**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 7:**చోడవరం లో కొలువై ఉన్న స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా ఉదయం 11 గంటలకు శాసన సభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు చేతుల మీదుగా వినాయక చవితి గణపతి నవరాత్రి ఉత్సవ రాట ముహూర్తం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పసుమర్తి సాంబశివరావు కార్యనిర్వాహణాధికారి ఎస్ వి వి. సత్యనారాయణ మూర్తి,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ.నాగ గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు మత్స్య రాజు,భక్తులు దాతలు తదితర గ్రామ పెద్దలు సేవకులు పాల్గొన్నారు

# గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనా స్థలాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్.

**విశాఖ దక్షిణం పెన్ పవర్,జులై 7 :** జీవీఎంసీ జోన్ – 4 పరిధి ఫిషింగ్ హార్బర్ ఎదురుగా బుక్క వీధి మెయిన్ రోడ్డుపై గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనా స్థలాన్ని జీవీఎంసీ కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానికులను గ్యాస్ సిలిండర్ పేలిన సంఘటనను వివరాలు అడిగి తెలుసుకున్నా రు. ఈ సంఘటనలో ఆరుగురికి ప్రమాదాలు జరగగా ,ఇద్దరు అక్కడే చనిపోయారని ఒకరు మార్గమధ్యంలో ఆసుపత్రికి తీసుకెళ్తుండగా చనిపోయారని ,ముగ్గురు కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నారని స్థానికులు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు కమిషనర్ కు తెలిపారు. అనంతరం సంఘటన స్థలాన్ని పూర్తిగా పరిశీలించి పోలీస్ ఇన్వెస్టిగేషన్ పూర్తయిన అనంతరం వ్యర్థాలను, డేబ్రిస్ ను తొలగించే కార్యక్రమం చేపట్టాలని , సంఘటన స్థలంలో ప్రజల గుమిగూడ కూడా, ట్రాఫిక్ కి ఇబ్బంది ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు. డిబ్రిస్ ను తొలగించేందుకు 15 మంది వర్కర్లను ఏర్పాటు చేశామని, ఒక జెసిబి ను ,టిప్పర్ ను కూడా సంసిద్ధం చేసామని కమిషనర్ కు జోనల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి కృష్ణంరాజు, సెంట్రీ సూపర్వైజర్ కిషోర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, శానిటేషన్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలి

## వీఎంఆర్డీఏ, జీవీఎంసీ కమిషనర్లతో జరిగిన సమీక్షలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఆగస్టు 07** :విశాఖ నగరంలో చేపట్టాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్ల అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చేం దుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అన్ని రకాల సాంకేతిక అంశాలను, టెండర్ల ప్రక్రియల ను త్వరితగిన పూర్తి చేయాలని చెప్పారు. వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఇతర అధికా రులతో గురువారం తన ఛాంబర్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విశాఖపట్టణం, విజయనగరం, అనకాలపల్లి జిల్లాల వరకు విస్తరించిన వీఎంఆర్డీఏ పరిధిలో చేపట్టాల్సిన 25 మాస్టర్ ప్లాన్ రోడ్లపై సమీక్షించారు. ఏయే చోట్ల ఎంత భూమి అవసరం, స్థానిక సమస్య లు, ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించా రు. భూసేకరణ, టెండర్లు, టీడీఆర్ ల జారీ ప్రక్రియలను నిబంధనలకు లోబడి పారదర్శకం గా నిర్వహించాలన్నారు. భవిష్యత్తు అవసరాల ను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాయుతంగా పనులు చేపట్టాలని సూచించారు. టెండర్ల ప్రక్రియలకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ రెండో వారం నుంచి పనులు మొదలు పెట్టాలని నిర్దేశించారు. పనులను ముమ్మరం చేయాలని, 2026 జూన్ లేదా జూలై నాటికి రోడ్లు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, ఆర్%డ%బి, ఎన్.హెచ్.ఎ.ఐ. అధికారు లు సమన్వయం వహించి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.

## చోడవరం పి ఏ సి ఎస్ అధ్యక్షునిగా మూలి నాయుడు...



**చోడవరం పెన్ పవర్ ఆగస్టు 7:**చోడవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గా చోడవరం జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గూనూరు. మూలి నాయుడు నియామకం అయ్యారు. అలాగే సభ్యులుగా గాంధీ గ్రామానికి చెందిన దాడి నాగ, అలాగే కుర్రు సూర్యను నియమిస్తూ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నూతన పాలకవర్గాన్ని కూటమి నాయకులు అభినందించారు....

## "అ అంటే అనాధలు కాదు... ఆ అంటే ఆత్మీయులు"

వెన్నెల ట్రస్ట్ ఉద్వేగ నినాదంతో బాలికల కోసం ప్రత్యేక కార్యక్రమం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 7 :** చీకటిలో మిగిలిన జీవితాల్లో వెలుగులు నింపా లనే సంకల్పంతో స్థాపించబడిన ఎస్ఎస్ఎస్ వెన్నెల ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఈ నెల 16వ తేదీన విశాఖపట్నంలోని విఎంఆర్ డిఏ చిల్డ్రన్స్ అరేనా లో ఓ ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ట్రస్ట్ సభ్యులు విశాఖ పబ్లిక్ లైబ్రరీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సదాశివుని రవితేజ మాట్లాడుతూ,"అ అంటే అనాధలు కాదు... ఆ అంటే ఆత్మీయులు" అనే భావనతో ఈ ట్రస్ట్ ను స్థాపించామని పేర్కొన్నా రు. ముఖ్యంగా ఆడపిల్లల సంరక్షణ, విద్య, వైద్యం, క్రీడల్లో పురోగతి వంటి రంగాలలో వారికి తోడుగా ఉండడమే తమ ప్రధాన లక్ష్యమ న్నారు.5 నుండి 18 ఏళ్ల వయస్సు మధ్య ఉన్న బాలికలకు నీడగా నిలవాలనే ఆశయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ షెల్టర్స్ సౌజన్యం అందిం చగా, ప్రముఖులు, కళాకారులు పెద్దఎత్తున పాల్గొననున్నారు.ప్రధాన ఆకర్షణలుగా:
జబర్దస్త్ టీం కళాకారులు,ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సమీరా భరద్వాజ్ జానపద కళాకారులు
సినీరంగానికి చెందిన ప్రముఖులు,ఈ కార్యక్ర మంలో పాల్గొని బాలికలకు ఆశాజ్యోతి కలిగించాలని వారు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మూన్ పవర్ ఈవెంట్స్ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్య లు, డ్రీమ్ షెల్టర్స్ నిర్వాహకులు కృషి చేస్తున్నారని తెలిపారు.

# మూడుకు చేరిన మృతుల సంఖ్య





- కేజీహెచ్ లో చికిత్స పొందుతూ ఒకరు మృతి
- సిలిండర్ పేలుడు ఘటనా స్థలాన్ని సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్
- కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు పరామర్శ, బాధిత కుటుంబీకులకు ఓదార్పు
- ఇద్దరు కేజీహెచ్ లో చికిత్స పొందుతుండగా, తీవ్రంగా గాయపడిన సన్యాసి మెడికవర్ కు తరలింపు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్టణం, ఆగస్టు 07** :విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్ సమీపంలో గురు వారం సాయంత్రం జరిగిన సిలిండర్ పేలుడు ఘటనా స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసా ద్ సందర్శించారు. అక్కడ ప్రమాదం జరిగి న తీరును సమీక్షించారు. ఘటనా స్థలంలో చెల్లా చెదురుగా ఉన్న ఇనుప సామగ్రి, ప్రమాదా నికి కారణమైన గ్యాస్ సిలిండర్ ను, వెల్డింగ్ దుకాణాన్ని పరిశీలించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు, స్థానికులతో మాట్లాడారు. ప్రమా దం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నా రు. అనంతరం అక్కడ నుంచి కేజీహెచ్ క్యాజువాలి టీని సందర్శించి అక్కడ చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించారు. అక్కడ నుంచి బర్న్స్ వార్డులో చికిత్స పొందుతున్న క్షతగా త్రులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ కేజీహె చ్ వైద్యాధికారులను ఆదేశించారు. ఎప్పటిక ప్పుడు వారి ఆరోగ్య స్థితిని పర్యవేక్షించాలని చెప్పారు.క్షతగాత్రుల పరామర్శ సమయంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ బాధిత కుటుంబీకులతో మాట్లాడి ఓదార్చారు. వారిలో ధైర్యం నింపారు. అన్ని విధాలుగా అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ పరామర్శించిన సమయంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణి, డీఎం%డ%హెచ్వో జగదీశ్ ఇతర వైద్యాధికారులు ఉన్నారు. అంతకుముందు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ కేజీహెచ్ క్యాజువాలిటీని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.సిలిండర్ పేలుడు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. గాయపడిన నలుగురిని అధికా రులు కేజీహెచ్ కు తరలించారు. ఇద్దరి మృతిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఘటనా స్థలం సందర్శనలో మీడియాతో మాట్లాడుతూ ధృవీకరించారు. చల్ల గణేశ్ కుమార్, శ్రీను అనే ఇద్దరు ఘటనా స్థలంలోనే చనిపోయారని, తీవ్రంగా గాయపడ్డ నలుగురిని కేజీహెచ్ కు తరలించామని చెప్పారు. వారికి మెరుగైన వైద్యం అందుతోందన్నారు. అయితే క్యాజువా లిటీలో చికిత్స పొందుతున్న సీహెచ్. ముత్యా లు అనే వ్యక్తి గురువారం రాత్రి 8.00 గంటల దాటిన తర్వాత చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. బర్న్స్ వార్డులో చికిత్స పొందుతున్న ముగ్గురిలో టి. సన్యాసి అనే వ్యక్తిని జిల్లా కలెక్ట ర్ ఆదేశాల మేరకు మరింత మెరుగైన వైద్యం కోసం వైద్యాధికారులు మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఇ. రంగారావు, ఎర్ర ఎల్లాజీ ప్రస్తుతం కేజీహెచ్ బర్న్స్ వార్డులో చికిత్స పొందుతున్నారు.




# నగరానికి శ్రావణశోభ







పువ్వుల ధరలకు"రెక్కలు"
ప్రజల జేబులకు'చిల్లు' వ్యాపారుల జేబులు'ఫుల్'
కొనుగోలు దారులతో
కలకలలాడిన పూర్ణ మార్కెట్ రైతు బజార్లు

# అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు

వార్డు అభివృద్ధి పనులకు అడ్డు చెప్పే వారిపై చర్యలు తప్పవుబీజోన్ 2 కమిషనర్ కనకమహాలక్ష్మి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు7:** జీవీఎంసీ జోన్ 2.12 వ వార్డు కనకదుర్గా నగర్ లో జరుగుతున్న రోడ్డు కాలువలు పనులను లక్ష్మీవారం జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పర్యవేక్షించారు.కాలువలపై ఉన్న ఆక్రమణ తొలగించాలని ఇంటి యజమానులను ఆమె హెచ్చరించారు.అభివృద్ధి పనులకు అడ్డు చెప్పవద్దని అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, కాలువలు రోడ్లు నిర్మించే సమయంలో ప్రజలు సహకరించాలని ఆమె తెలిపారు.కాలువల నిర్మాణం పనులు పూర్తయిన వెంటనే రోడ్లు నిర్మాణపనులు కూడా చేపడతారని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉంటుందని,పనులు పూర్తయ్యే వరకు పారిశుద్ధ కార్మికులకు ప్రజలు తమ బాధ్యతగా చెత్తను వారికి అందజేయాలని,కాలువల్లో నీటిలో చెత్త వేయరాదని,నీటి నిలువలు లేకుండా దోమల వృద్ధి కాకుండా చూడాలని ప్రజలకు ఆమె తెలియజేశారు. జోన్ 2 పరిధిలో లక్ష్మీవారం పర్యటనలో పలు అంశాలు తమ దృష్టికి వచ్చాయని త్రాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు ఆమె సూచించారు. పర్యటనలో అన్నా క్యాంటీన్ పనితీరు అల్పాహారం నాణ్యతను పరిశీలించారు. పర్యటనలో సచివాలయ సిబ్బంది.12 13 వార్డుల సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు.టిడిపి నాయకులు గాడి సత్యం.ఏడువాక సన్యాసిరావు.రామకృష్ణ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ

- ఐసిడిఎస్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భారీ ర్యాలీ.
- బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టండి - వ్యాధి నిరోధక శక్తిని పెంచండి అంటూ పలు నినాదాలు.
- ముంచంగిపుట్టు ఐసిడిఎస్ ఇన్చార్జి సిడిపిఓ ఎస్ రాజేశ్వరి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 07.**మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఇంచార్జి సిడిపిఓ ఎస్ రాజేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల శిశు సంక్షేమ అభివృద్ధి కార్యాలయం నుండి భారీ ర్యాలీగా తరలివచ్చి నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి తల్లిపాల ప్రాముఖ్యతపై పలు నినాదాలు చేశారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టండి - వ్యాధి నిరోధక శక్తిని పెంచండి, బిడ్డకు తల్లిపాలు పెట్టండి - క్యాన్సర్ నుండి కాపాడండి, తల్లిపాలు ముద్దు - డబ్బాపాలు వద్దు అంటూ పలు నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా గురువారం సిడిపిఓ రాజేశ్వరి మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు 23 పంచాయితీల పరిధిలో గల అన్ని ప్రధాన, మినీ అంగన్వాడి కేంద్రాల తో పాటు గ్రామ సచివాలయాలు, సిహెచ్సి పరిధిలో తల్లిపాల వారోత్సవము ఘనంగా నిర్వహించమన్నారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని తల్లిపాలు పట్టడంతో బిడ్డకు ఎంతో శక్తి పెరుగుతుందని అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. బిడ్డకు డబ్బా పాలు ఎట్టి పరిస్థితుల్లో పట్టారాదని తల్లిపాలె బిడ్డకు అమృతంలా పనిచేస్తుందని ఆమె అన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్క గర్భిణీ, బాలింతలకు అంగన్వాడి కార్యకర్తలు ద్వారా తల్లి పాలపై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సిహెచ్ వరహాలమ్మ, ఎస్ కొండమ్మ, సిహెచ్ స్వర్ణ, వెలుగు ఏపీఎం సిహెచ్ కళావతి, వివిధ పంచాయతీల గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, మినీ అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీసు శిక్షణ కేంద్రంలో త్వరితగతిన మౌళిక వసతులు కల్పించాలి

- విజయనగరం జిల్లా ఎస్పీ వకల్ జిందల్,





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం ఆగస్టు 7 :**విజయనగరం జిల్లా సారిపల్లిలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (డి.పి.టి.సి) ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగస్టు 7న ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంకు త్వరలో సుమారు 150మంది ట్రెయినీ కానిస్టేబుళ్ళు శిక్షణకు రాను న్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు ఎదు రుకాకుండా అవసరమైన అన్ని మౌళిక వసతు లను త్వరితగతిన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – సారిపల్లిలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో అవసరమైన మౌళిక వసతుల ను కల్పించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రస్తుతం పోలీసు కానిస్టేబుళ్ళ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చే శిక్షణ కార్యక్రమంలు మాత్రమే కొనసాగుతున్నాయ న్నారు. జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంకు కొద్ది రోజుల్లో సుమారు 150మంది వరకు ట్రెయినీ కానిస్టేబుళ్ళు శిక్షణకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ శిక్షణ కూడా వచ్చే నెలలోనే ప్రారంభం కానున్నట్లు, అందుకు అనుగుణంగా మౌళిక వసతులు కల్పించాలన్నారు. శిక్షణకు వచ్చే శిక్షణార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలోని తరగతి గదులను, కార్యాలయం, వంట గది, డైనింగు హాలు, స్టోరు రూం, వాష్ రూంలను, స్నానపు గదులను, మినరల్ వాటర్ ప్లాంట్, లైబ్రరీ, పరేడ్ గ్రౌండు, ఫైరింగు రేంజ్ లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. శిక్షణ కేంద్రంలో మంచాలు, పరుపులు, క్రీడా సామగ్రి, టేబుల్స్, కంప్యూటర్లు, ఫ్యానులను వినియోగంలోకి తీసుకొని రావాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా పోలీసు కేంద్రంలో సుమారు 150మంది పోలీసు కానిస్టేబుళ్ళు శిక్షణ పొందేందుకు అవసరమైన నిర్మాణాలను గతంలోనే చేపట్టినట్లుగా అధికారులు జిల్లా ఎస్పీకి వివరించారు. శిక్షణ కేంద్రంలో మంచినీటి సమస్య రాకుండా చూడాలని, డి.పి.టి.సి.కి అవసరమైన మంచి నీరు సరఫరా అయ్యే విధంగా మున్సిపల్ అధికారులతోను ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడ్, చర్యలు చేపట్టా లని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీలారావు, భోగాపురం సిఐ జి.రామకృష్ణ, డి.పి.టి.సి. సిఐ బి.లలిత, అర్బ జి.గోపాల నాయుడు, నెల్లిమర్ల ఎస్ఐ గణేష్,
ఇతర పోలీసు అధికారులు, డిపిటిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ వద్ద గ్యాస్ ప్రమాదం పై కె కె రాజు దిగ్బంతి



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఆగస్టు 7. :**విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో చోటు చేసుకు న్న గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రమాదం చాలా బాధాకరం మని, ఈ ప్రమాదంలో ముగ్గురు బాధితులు ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని, వారి మరణం తీవ్రంగా కలచివే సిందని విశాఖ జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షు లు కె కె రాజు తన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాని, ప్రమాదంలో గాయపడి నవారికి తగిన మెరుగైన వైద్యం అందించేందుకు విధంగా ప్రభుత్వం చేయాలని, అలాగే, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# నాటు తుపాకుల ఏరివేతే లక్ష్యంగా "కార్డన్ అండ్ సెర్చ్" ఆపరేషన్

- గ్రామాల్లోని ప్రజలతో వ్యవహరించాల్సిన తీరును పై దిశా నిర్ధేశం
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, విజయనగరం ఆగస్టు 7 :**నాటు తుపాకుల ఏరివేత, గంజాయి, నాటు సారా నియంత్రణే లక్ష్యంగా ఏజన్సీ ప్రాంతాల్లోని ముందుగా గుర్తించిన గిరిజన గ్రామాల్లో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషను నిర్వహించాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
ఐపిఎస్ ఆగస్టు 7న ఆదేశించారు. నాటు తుపాకులు కలిగి ఉండడం, లైసెన్సు లేకుండా తుపాకుల వినియోగించడం చట్టరీత్యా నేరమన్న విషయాన్ని గ్రామస్థులకు అర్ధమయ్యే రీతిలో వివరించి, అవగాహన కల్పించా లన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – ఏజన్సీ ప్రాంతాల్లో అడవి పందుల నుండి పంటలను రక్షించుకొనేందుకు మరియు అడవి పందులను వేటాడేందుకు కొంతమంది నాటు తుపాకులను అనధికారంగా
వినియోగిస్తున్నట్లుగా పోలీసుల దృష్టికి వచ్చిం దన్నారు. క్షేత్ర స్థాయిలో నాటు తుపాకులు వినియోగించే వ్యక్తుల సమాచారాన్ని సేకరిం చాలన్నారు. ఇందుకు గ్రామ స్థాయిలో నిఘా ఏర్పాటు చేయాలని, మహిళా సంరక్షణ పోలీసులు మరియు దత్తత గ్రామాల పోలీసు సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన గ్రామాల్లో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్ ను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సందర్శనలు చేసే సమయంలో నాటు తుపాకులు కలిగి ఉండడం ఇండియన్ ఆర్మ్స యాక్టు ప్రకారం తీవ్రమైన నేరం పరిగణించడం జరుగుతుందన్న విషయాన్ని గిరిజనులు, గ్రామస్థులకు అర్ధమ య్యే రీతిలో తెలపాలన్నారు. ఎవరి వద్దనైనా నాటు తుపాకీ ఉన్నట్లయితే స్వచ్ఛందంగా అప్పగించాలన్నారు. 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరే షన్స్ లో ఎవరి వద్దనైనా నాటు తుపాకులు పట్టుబడితే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అటువంటి వ్యక్తుల పై కేసులు నమోదు చేసి, చట్టరీత్యా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధికారులను ఆదేశించారు. ఈ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషనుకు నిర్వహించే ముందు ఆపరే షను యొక్క ముఖ్య ఉద్ధేశ్యాన్ని, ఆపరేషనులో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందికి వారు నిర్వర్తించాల్సిన విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయా గ్రామాల్లోని ప్రజలతో వ్యవహ రించాల్సిన తీరును గురించి ముందుగా వివరిం చి, దిశా నిర్ధేశం చేయాలన్నారు. సోదాల్లో ఏమైనా గంజాయి, నాటుసారా, నాటు తుపాకులు లభ్యమైతే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు
చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన టెలి కాన్ఫరెన్సులో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవు లు, పలువురు సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పబ్బం గడుపుకోవడానికి అవాకులు, చవాకులు పేలితే సహించం

## వైసీపీ జగ్గంపేట మండల ఉపాధ్యక్షుడు వానాసి సుబ్రహ్మణ్యం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 7 :** మాజీ మంత్రి, వైసిపి జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట నరసింహంపై అవాకులు చవాకులు పేలితే సహించబోమని వైసీపీ జగ్గంపేట మండల ఉపాధ్యక్షుడు వానాసి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. గురువారం జగ్గంపేట వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం జగ్గంపేటలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు స్వగృహంలో నిర్వహించిన జక్కంపూడి రామ్మోహనరావు జయంతి కార్యక్రమంలో వైసీపీ నాయకుడు అత్తులూరి సాయిబాబు చేసిన వ్యాఖ్యలకు వానాసి సుబ్రహ్మణ్యం మీడియా ముఖంగా కౌంటర్ ఇచ్చారు. అత్తులూరి సాయిబాబాకు గుర్తింపు ఇచ్చిన వ్యక్తి మాజీమంత్రి, జగ్గంపేట వైసీపీ ఇన్చార్జి తోట నరసింహం అన్నారు. ఏదైనా స్థాయిని బట్టి మాట్లాడాలని ఆయన్ను విమర్శించే స్థాయి నీది కాదన్నారు. ఎక్కడో మారు మూల గ్రామంలో ఉన్న నిన్ను జిల్లా, రాష్ట్ర స్థాయిలో పదవులు కట్టబెట్టారని అది తోట నరసింహం దయ అన్నారు. నీకు ఇరిగేషన్ అప్పగిస్తే నువ్వు రాజభవనం కట్టుకున్నావు అది నీసొంత నిధులతో కట్టుకుంటే మీ నాన్న పేరు ఎందుకు పెట్టుకోలేదని ప్రశ్నించారు. కార్యకర్తలను గుర్తించలేదని మాట్లాడుతున్నావని అలా అంటే నువ్వు పీసీసీ నెంబర్ ఎలా చేశావని అడిగారు. జక్కంపూడి రామ్మోహనరావు, తోట నరసింహంది మంచి స్నేహ బంధమని 2004లో నరసింహంకు సీటు ఇచ్చింది రామ్మోహనరావు అని అప్పుడు నేను పక్కనే ఉన్నానని నువ్వు ఎక్కడ ఉన్నావన్నారు. నువ్వు గొప్పలు చెప్పుకోవడానికి పార్టీ మారి, పబ్బాలు గడుపుకోవడానికి పార్టీలో ఉండి కూడా నమ్మక ద్రోహం చేశావని విమర్శించారు. రెండు నాలుకల ధోరణితో మాట్లాడడం కరెక్టు కాదన్నారు. తోట నరసింహం నియోజకవర్గానికి ఏం చేయలేదని చెప్పడానికి సరిపోవన్నారు. నువ్వు మాట్లాడే మాటలకు తగిన మూల్యం చెల్లించుకుంటావని అసలు నీ సొంత గ్రామం మల్లిశాలలో నువ్వు ఎంత మందికి తెలుసునని సూటిగా ప్రశ్నించారు. క్రింది స్థాయి కార్యకర్తను గుర్తించలేని వ్యక్తిత్వం నీదని సాయిబాబును తీవ్రంగా విమర్శించారు. మళ్లీ నరసింహం కోసం ఎక్కడైనా మాట్లాడితే నీ చరిత్ర బయట పెట్టడం జరుగుతుందని అత్తులూరి సాయిబాబును ఉద్దేశించి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

# ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ని ఫోన్లో హెచ్చరించిన పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 7:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ఉద్దేశించి వైసీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. స్థాయి మరిచి విమర్శలు చేస్తున్నావ్, నీకు తగదని ఇజ్రాయిల్ ను ఫోన్లో తీవ్రంగా హెచ్చరించారు. దేశ ప్రధానమంత్రి మోడీచే ప్రశంసలు అందుకున్న పవన్ కళ్యాణ్ నా నీవు విమర్శించేదని మండిపడ్డారు. ఈ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో కీలక భూమిక పోషిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామిగా ఉన్న నీతి,నిజాయితీ గల పవన్ కళ్యాణ్ ని మరొక్కసారి నీవు గాని, నీ వైసీపీ నాయకులు గాని విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు..

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

డిఆర్వో మాధవి



**అమలాపురం వెన్ పవర్ ఆగస్టు 7:** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని మొదటి టీకా గా రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని డిఆర్ఓ కే.మాధవి తెలిపారు. ప్రపం చ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆఖరి రోజైన గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన వరకు నిర్వ హిం చిన తల్లిపాల వారో త్సవ ర్యాలీని డిఆర్ఓ కే మాధవి కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానమని అన్నారు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని సూచించారు తల్లిపాల ప్రాముఖ్యతను, ప్రతి ఒక్కరు గుర్తించి తల్లిపాల సంస్కృతిని కొనసాగించేలా ప్రోత్సహించాలన్నారు తల్లిపాల ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసు కుని ఆ దిశగా ఈ వారోత్స వాలలో ప్రోత్సాహాన్ని అందించాలన్నారు.తల్లి పాల ద్వారాపిల్లలకు రాగ నిరోధక శక్తి పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డి ఎం అండ్ హెచ్ ఓ ,,సి హెచ్ వి భరత్ లక్ష్మి, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ జెండా వద్దు - పేపర్ జెండా ముద్దు



ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి.



**ఆత్రేయపురం,పెన్ పవర్ ఆగస్టు 7:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ ప్రధాన ఫౌండేషన్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ ప్రాధాన్యాన్ని గుర్తు చేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతా శ్యామ్ కుమార్ నేతృత్వంలో 1, 2 తరగతులలో చదువుతున్న 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. "ప్లాస్టిక్ జెండా వద్దు - పేపర్ జెండా ముద్దు" అనే నినాదంతో, వారు స్వయంగా 79 పేపర్ జెండాలను తయారుచేశారు. ఈ జెండాలు ప్రత్యేకంగా 7.9 సెంటీమీటర్ నుండి 7.9 అంగుళాల వరకు ఉండే విధంగా రూపొందించబడ్డాయి. అంతేగాక, ఈ పేపర్ జెండాలను వారు కేవలం 79 నిమిషాల్లో సిద్ధం చేశారు.
తర్వాత ఈ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు పేపర్ జెండాలను అందిస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి, పర్యావరణాన్ని కాపాడాలి అనే సందేశాన్ని చైతన్యవంతంగా ప్రచారం చేశారు. చిన్నారుల చొరవకు గ్రామస్థులు అభినందనలు తెలుపుతూ, ఈ అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఎంతో ప్రశంసించారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి"అన్నారు.

# మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న కంబాల

- బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు కంబాల ఉచితంగా పట్టు చీరలు పంపిణీ
- బోనాలు కార్యక్రమానికి 50,000 వేలు రూపాయలు విరాళం



**గోకవరం, పెన్ పవర్,ఆగస్టు 07:** గోకవరం మండలం పెంటపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన మాతృశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. గ్రామస్తులు, మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గజామాలతో సత్కరించి, మెమెంటో అందజేశారు. తొలిత గ్రామంలోని వేగులమ్మ అమ్మవారిని దర్శించుకుని, మహిళలతో కలిసి బోనాలు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. బోనాలతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారులోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద అందజేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాలు ఎత్తుకున్న 300 మంది మహిళలకు పట్టు చీరలు ఉచితంగా పంపిణీ చేశారు. బోనాలు కార్యక్రమానికి 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. అలాగే ఆదివారం నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి 300 కిలోల బియ్యం, 300 కిలోల చికెన్ విరాళాన్ని ప్రకటించారు. ఈ



సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఆడపడుచుకు పట్టు చీర అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. మహిళల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, ఎంపీటీసీ సభ్యులు గండికోట రామకృష్ణ, ఆలయ ధర్మకర్త ఎన్. నాగన్న, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వెంకటరామ కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ వేగూరి రామకృష్ణ, పాలరాజు, కొండ ముసలయ్య, కాకర దుర్గారావు, ధార శ్రీను, నండూరి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంత పాపం చేశావ్ రేవంత్..?

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోనూ ఇటీవల మహిళల సంక్షేమాన్ని మెరుగుపరిచేందుకు చేపట్టిన మహాలక్ష్మి పథకం చర్చనీయాంశమవుతోంది. ఈ పథకం కింద ప్రభుత్వానికి చెందిన పోస్టాఫీసుల్లో ఖాతా తెరవడం ద్వారా నెలకు రూ.2500 అందుతాయని వార్తలు ప్రచారమయ్యాయి. ఈ వార్తల వల్ల నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు ఎదుట మహిళలు భారీగా గుమికూడారు.

ఈ సందర్భంగా తలెత్తిన అయోమయం, అవగాహన లోపం వల్ల ఇద్దరు మహిళల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వారి మధ్య మాటామాటా పెరిగి చివరికి జుట్లు పట్టుకుని కొట్టుకునే దాకా వెళ్లింది. ఈ ఘర్షణ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ముఖ్యంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు.

**కేటీఆర్ ట్వీట్**

ఈ వీడియోను %శ% లో షేర్ చేసిన కేటీఆర్ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు."ఎంత పాపం చేశావ్ రేవంత్.. నిన్నటివరకు %=ుజ% బస్సుల్లో ఆడబిడ్డల మధ్య కొట్లాట పెట్టావు. ఇప్పుడు మహాలక్ష్మి పేరిట మధ్యపెట్టి జుట్లు పట్టుకొని కొట్టుకునేలా చేస్తావా?" అంటూ ప్రశ్నించారు.

**పాలసీపై అపోహలే కారణం?**

అధికారికంగా ఈ పథకం అమలులో ఉన్నదా లేదా అన్న దానిపై స్పష్టత లేకపోవడం, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన లేకపోవడం వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడ్డట్లు చెబుతున్నారు. ఈ పథకం కింద నెలకు డబ్బు జమవుతుందనే భావనతోనే పోస్టాఫీసుల్లో ఖాతాలు తెరవాలనే ఉద్దేశంతో



మహిళలు భారీగా చేరుకున్నారు.

**ప్రభుత్వ స్పందన అవసరం**

ఈ ఘటనల నేపథ్యంలో మహాలక్ష్మి పథకం పట్ల ప్రజల్లో స్పష్టత కలిగించేలా ప్రభుత్వం వెంటనే స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉంది. పథకాలను ప్రకటించినంత వేగంగా వాటి అమలుపై స్పష్టత ఇవ్వకపోతే ఇలా కలవరం, అపోహలు, ఇబ్బందులు తలెత్తడం కొత్త విషయం కాదు.

ప్రజల సంక్షేమం కోసం తెచ్చిన పథకం, వారి మధ్య గొడవలకు కారణం

కావడం విచారకరం. ప్రభుత్వం ఎటువంటి సంకేతాలు ఇస్తున్నదీ, వాటి అమలు ఎలా జరుగుతుందన్నది స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఇప్పటికీ ఉంది. లేదంటే నిస్సందేహంగా ఇలాంటి సంఘటనలు మరిన్ని చోటుచేసుకునే అవకాశముంది.

# ఒక్క నియోజకవర్గంలోనే లక్ష నకిలీ ఓట్లు! రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం పై చేసిన తీవ్రమైన ఆరోపణలు దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని, లక్షలాది నకిలీ ఓట్లు నమోదయ్యాయని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలు ఎన్నికల పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

**బెంగళూరులో లక్ష నకిలీ ఓట్లు**

రాహుల్ గాంధీ ముఖ్యంగా కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఉన్న మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఉదాహరణగా చూపారు. అక్కడ ఉన్న మొత్తం 6.5 లక్షల ఓటర్లలో సుమారు లక్ష నకిలీ ఓట్లు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ నకిలీ ఓట్లలో వివిధ రకాల అవకతవకలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఇందులో డూప్లికేట్ ఓటర్లు 11,965 మంది, తప్పుడు చిరునామాలతో ఉన్న ఓటర్లు 40,009 మంది, బల్క్/ఒకే చిరునామాతో ఉన్న ఓటర్లు 10,452 మంది, తప్పుడు ఫొటోలు ఉన్న ఓటర్లు 4,132 మంది, ఫారం-6 దుర్వినియోగం ద్వారా నమోదైనవారు 33,692 మంది ఉన్నారు. ఈ గణాంకాలు ఓటర్ల జాబితాలో లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు.

**మహారాష్ట్రలో కొత్త ఓటర్ల నమోదుపై అనుమానాలు**

మహారాష్ట్రలో ఓటర్ల నమోదుపై కూడా రాహుల్ గాంధీ అనుమానాలు వ్యక్తం చేశారు. గత ఐదు నెలల్లోనే 40 లక్షల కొత్త ఓటర్లు నమోదయ్యారని, ఇది గత ఐదేళ్లలో నమోదైన సంఖ్యను మించిపోయిందని ఆయన అన్నారు. ఈ గణనీయమైన పెరుగుదల సాధారణమైనది కాదని, దీనిపై లోతైన విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్యకాలంలోనే కోటి ఓటర్లు నమోదు కావడంపై కూడా ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

**ఈసీఐపై రాహుల్ గాంధీ ప్రశ్నలు**

రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం పనితీరుపై అనేక ప్రశ్నలు లేవనెత్తారు. తమ పార్టీ ఓటర్ల జాబితాను కోరినప్పటికీ, ECI నిరాకరించిందని ఆయన ఆరోపించారు. ఓటర్ల జాబితా దేశ సంపదని, అది పార్టీలకు ఎందుకు అందుబాటులో ఉండకూడదని ప్రశ్నించారు. మెషిన్ ద్వారా చదవగలిగే ఫార్మాట్‌లో ఓటర్ల జాబితాను ఇవ్వకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

**ఎన్నికల సంఘం స్పందన**

రాహుల్ గాంధీ ఆరోపణలకు కర్ణాటక రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం స్పందించింది. రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలపై ఆధారాలు ఇవ్వాల్సిందిగా కోరుతూ ఒక లేఖను రాసింది. నకిలీ ఓటర్ల వివరాలను డిక్లరేషన్ రూపంలో అందిస్తే, వాటిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని %జజుూ% కార్యాలయం స్పష్టం చేసింది. ఈ పరిణామాలు భారత ఎన్నికల వ్యవస్థ పారదర్శకతపై తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ ఆరోపణలపై %జుజ×%, కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# లిక్కర్ స్కాం : పవన్ ఒక్కరే సేఫ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ లిక్కర్ స్కాం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. వైసీపీ ముఖ్య నేతలు ఈ కుంభకోణంలో ఇరుక్కుని ఇప్పటికే జైలుకు వెళ్లారు. అయితే స్కాంలో కీలక నిందితుడుగా చెబుతున్న ఏ34 వెంకటేశ్ నాయుడు పాత్ర ఇటీవల సంచలనంగా మారింది. ఆయన ఫోన్ నుంచి సిట్ వెలికి తీసిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం వైరల్ గా మారాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక నేతలు అందరితోనూ ఆయన ఫొటోలు బయటకు రావడంతో లిక్కర్ స్కాంలో పాత్రధారులు అంటూ పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ తో వెంకటేశ్ నాయుడు ఫొటోలు దిగడంతో వైసీపీ అటాక్ ప్రారంభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోద్బలంతోనే స్కాం జరిగిందని ఆరోపిస్తోంది.

అయితే వైసీపీ ఆరోపణల్లో పస లేకపోయినప్పటికీ వెంకటేశ్ నాయుడు ఫొటోలు మాత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పార్టీల నేతలు అందరినీ ఉలికిపాటుకు గురిచేశాయి. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం మంత్రివర్గ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారని అంటున్నారు. వెంకటేశ్ నాయుడు వంటివారితో ఫొటోలు దిగే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన మంత్రివర్గ సహచరులకు సూచించారు. వెంకటేశ్ నాయుడు ఎవరో ఎలాంటి వాడో ముందుగా చంద్రబాబుకు తెలియక పోయినప్పటికీ, నిందితుడు తనతో దిగిన ఫొటోను చూసి చంద్రబాబు షాక్ తిన్నారని అంటున్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి లోకేశ్ తోపాటు ఇతర టీడీపీ నేతలతోనూ వెంకటేశ్ నాయుడు ఫొటోలు దిగారు. అదే సమయంలో తెలంగాణలో అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులతోనూ సన్నిహిత సంబంధాలు నెరిపినట్లు బయటపడింది. డబ్బు కట్టలు లెక్కపెడుతున్న వెంకటేశ్ నాయుడు వీడియో వైరల్ అయిన తర్వాత చాలా ఫొటోలు బయటకు వచ్చాయి. రెండు రాష్ట్రాల్లో ముఖ్యులు అందరితోనూ ఆయన ఫొటోలు ఉండటంతో ఆయన ఎవరికి సన్నిహితుడు? ఏం చేస్తుంటాడు అన్న చర్చ మొదలైంది. అయితే ఇదే సమయంలో ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాత్రమే వెంకటేశ్ నాయుడు నుంచి సేఫ్ గా తప్పించుకున్నారని అంటున్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రముఖులు అందరితోనూ వెంకటేశ్ నాయుడు ఫొటోలు బయటపడ్డాయి. ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఎప్పుడో ఒకసారి వారు కలవడం జరిగింది. సందర్భం ఏదైనా నాటి ఫొటోలు ఇప్పుడు రచ్చకు దారి తీస్తున్నాయని అంటున్నారు.

కానీ, డిప్యూటీ సీఎం పవన్ మాత్రం ఈ ఎపిసోడ్ లో సేఫ్ గా ఉండటమే ఆసక్తికరంగా మారింది. దాదాపు పదేళ్లుగా రాజకీయాల్లో కీలకంగా ఉన్న పవన్ వద్దకు ఒకసారి కూడా వెంకటేశ్ నాయుడు వెళ్లలేదా? లేక పవన్ మాత్రమే ఆయన ఎవరో తెలుసుకుని అపాయింట్‌మెంట్ ఇవ్వలేదా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ముఖ్యమంత్రి, మంత్రి వంటి స్థాయి ఉన్న నేతల వద్దకు చాలా మంది వచ్చి కలుస్తుంటారు.. లిక్కర్ స్కాంలో నిందితుడు అయిన వెంకటేశ్ నాయుడు సైతం తన ప్రయోజనాల కోసం నేతలు అందరిని కలిసినట్లు చెబుతున్నారు. అయితే ఆయన పవన్ ను కలుసుకోకపోవడమే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఒకవేళ పవన్ ను కూడా వెంకటేశ్ నాయుడు కలిసి ఉంటే వైసీపీ మరింతగా అస్త్రాలు సంధించేది. అదే సమయంలో తమ పార్టీతో అతడి సంబంధం లేదని ఇంకా బలంగా చెప్పగలిగేది. కానీ, పవన్ ఈ విషయంలో విపక్షానికి ఆ అవకాశం ఇవ్వలేదని అంటున్నారు.

# నెల రోజుల్లో జిల్లాల విభజన.. బాబుపై విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబుపై విమర్శలు వస్తున్నాయి. కేవలం నెల రోజుల్లోనే ప్రస్తుతం ఏపీలో ఉన్న 26 జిల్లా లను 32 జిల్లాలుగా విభజించడంతోపాటు.. వాటికి కొత్త పేర్లు, రెవెన్యూ డివిజన్ల సరిహద్దుల మార్పు వంటి వి చేసి తీరాలని చంద్రబాబు తేల్చి చెప్పారు. అయితే.. ఈ వ్యవహారం అంత తొందరగా జరుగుతుందా? అనేది సొంత నేతలు, మంత్రుల నుంచే ఎదురవుతున్న ప్రశ్న. ఇదే విషయాన్ని పలువరు ఎమ్మెల్యేలు కూడా ప్రశ్నిస్తున్నారు. గతంలో వైసీపీ కూడా ఇలానే తొందరపడి.. చేసిన పనికి ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చిందని గుర్తు చేస్తున్నారు.ముఖ్యంగా జిల్లాల సరిహద్దులు నిర్ణయించడం.. మార్చడం అంటే.. రెండు మూడు జిల్లాలకు చెందిన అధికారులు, కలెక్టర్లు కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం. దీనికి వారు కనీసంలో కనీసం.. ఐదారు రోజుల పాటు కసరత్తు చేయాల్సి ఉంటుంది. అనంతరం.. స్థానికుల నుంచి అభిప్రాయ సేకరణ కూడా చేపట్టాలి. వారి అభిప్రాయాలు.. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు.. ప్రముఖుల పేర్లు, అదేవిధంగా స్థానికుల సెంటిమెంటును దృష్టిలో పెట్టుకుని జిల్లాల విభజన చేయాలి. దీనికి ఎంత లేదన్నా.. ఐదు నుంచి ఆరు మాసాల సమయం పడుతుంది.మరీముఖ్యంగా ప్రస్తుతం వివాదంగా ఉన్న అన్నమయ్య జిల్లా, పల్నాడు జిల్లా, శ్రీసత్యసాయి జిల్లా, కోనసీమ, మన్యం జిల్లాల పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అక్కడ మార్పులు చేర్పులు చేయాలంటే. మరింత సమయం పట్టేలా ఉందని పార్టీ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. అదేసమయంలో రెవెన్యూ డివిజన్లను మార్చాలన్నా.. గ్రామ సభలను నిర్వహించి.. సరైన నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలి. అప్పటికి కానీ.. విభజన ప్రక్రియ చేపట్టే అవకాశం లేదని అంటున్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం సీఎం చంద్రబాబుకేటాయించిన నెల రోజుల సమయం సరిపోదని.. హడావుడిగా నిర్ణయం తీసుకున్నా.. పార్టీకి ఒన గూరే ప్రయోజనం కూడా ఉండదని చెబుతున్నారు. గతంలో వైసీపీ మాదిరిగా పరిస్థితి మారితే ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. ఈ క్రమంలో కనీసంలో కనీసం.. నాలుగు మాసాల సమయం ఇవ్వాలని ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అంతేకాదు.. కేంద్ర ఎన్నికల సంఘం వచ్చే మార్చి 31 వ తేదీ వరకు సమయం ఇచ్చినందున సమయం సరిపోతుందని అంటున్నారు. మరి చంద్రబాబు వీరి వినతులు పరిశీలిస్తారో లేదో చూడాలి.

# అమెరికాకు డంకీ రూట్.. అడ్డంగా బుక్కైన ఇద్దరు భారతీయులు



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఇద్దరు భారతీయులను అక్కడి బోర్డర్ పెట్రోలింగ్ సిబ్బంది అరెస్ట్ చేశారు. ఈ ఘటన మెనే రాష్ట్రంలోని బ్రిడ్జ్‌వాటర్ సమీపంలోని అమెరికా-కెనడా సరిహద్దులో చోటుచేసుకుంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, కాలినడకన సరిహద్దు దాటి అమెరికాలోకి ప్రవేశించేందుకు వారు ప్రయత్నించారు. అయితే బోర్డర్ గస్తీ సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు.

**డంకీ రూట్ కదలికలు మళ్లీ ఉధృతం?**

ప్రస్తుతం అరెస్టులో ఉన్న ఈ ఇద్దరు భారతీయుల వివరాలను అధికారులు ఇంకా వెల్లడించలేదు. కానీ, ఈ ప్రాంతంలో సాధారణంగా ఇటువంటి అక్రమ చొరబాట్లు అరుదుగా జరుగుతుంటాయని చెబుతున్నారు. గత కొన్ని వారాలుగా అమెరికా సరిహద్దుల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడంతో, డంకీ రూట్ ద్వారా అక్రమంగా ప్రవేశించే ప్రయత్నాలు తగ్గుముఖం పట్టాయని పేర్కొనవచ్చు.

**గత వారం 16 మంది అరెస్ట్**

ఇటీవలి దర్యాప్తులలో భాగంగా గత వారం రోజుల క్రితం బ్రిడ్జ్‌వాటర్ ప్రాంతంలో బోర్డర్ పెట్రోలింగ్ సిబ్బంది మొత్తం 16 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారు. వీరిలో 13 మంది రొమేనియా పౌరులు, 1 కొలంబియా దేశస్థుడు, ఇద్దరు భారతీయులు ఉన్నారు.

**ట్రంప్ పాలన కఠిన వైఖరి**

డంకీ రూట్ లేదా ఇతర అక్రమ మార్గాల ద్వారా అమెరికాలోకి ప్రవేశించే వారిపై ప్రస్తుతం ట్రంప్ సర్కారు మరింత కఠిన చర్యలు తీసుకుంటోంది. సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్నవారిని గుర్తించి అరెస్టు చేసి స్వదేశాలకు తిరిగి పంపే ప్రక్రియ కొనసాగుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం, గత ఆరు నెలల్లో దాదాపు 1,700 మంది భారతీయులను అమెరికా నుంచి వెనక్కి పంపించారు.

**మిగిలిన భారతీయులకు హెచ్చరిక**

ఈ నేపథ్యంలో అమెరికాలో స్థిరపడాలనే ఆశతో అక్రమ మార్గాలు ఎంచుకునే భారతీయులకు ఇది గమనించదగ్గ పరిణామం. డంకీ రూట్ మార్గంలో ప్రయాణం చేయడం అనేక రిస్కులతో కూడుకున్నదే కాకుండా, అరెస్టు అయ్యే ప్రమాదం, దేశ బహిష్కరణ కూడా ఎదురవుతుంది. కావున చట్టబద్ధమైన వీసా, పత్రాలతోనే ప్రవేశించేలా ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# కడపలో వైఎస్ సునీత.. పులివెందుల ఉప ఎన్నికపై షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ సీఎం జగన్మోహనరెడ్డి చిన్నాన్న వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల సమయంలో జరుగుతున్న పరిణామాల పట్ల భయాందోళన వ్యక్తం చేసిన ఆమె, గతంలో తన తండ్రి వివేకానందరెడ్డి హత్య మళ్లీ గుర్తుకు వస్తోందని వ్యాఖ్యానించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో వైఎస్ సునీత ఎస్పీని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది."జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్నఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకా హత్య గుర్తుకొస్తుంది. గొడ్డలి పోటుతో వివేకాను హత్య చేసి గుండెపోటుగా నమ్మించారు. టీడీపీ నేతలు చంపించారని నమ్మబలికారు. పోలీసులను బెదిరించి క్రైం సీన్ తుడిచేశారు. హత్య తర్వాత ఓ లేఖ తెచ్చి మా నాన్నను ఆదినారాయణరెడ్డి, సతీశ్ రెడ్డి, బీటెక్ రవి చంపినట్లు సంతకం చేయమంటే నేను చేయలేదు. అవినాశ్ రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారు" అంటూ సునీత చెప్పారు.

అదేవిధంగా ఇప్పుడు జరుగుతోంది. మా బంధువు సురేశ్ పై అవినాశ్ రెడ్డి అనుచరులు దాడి చేశారనే అనుమానం ఉంది. ఆరేళ్లుగా వివేకా హత్యపై పోరాడుతున్నాను. ఇప్పటివరకు దోషులకు శిక్ష పడలేదు. వివేకాను నేను, నా భర్త చంపినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అని సునీత డిమాండ్ చేశారు. నాన్న మళ్లీ తిరిగిరాడు. ప్రజలు ఆలోచించి నిజం బయటకు వచ్చేలా చూడాలని సునీత కోరారు. రేపు వివేకానందరెడ్డి జయంతి. నా తల్లి నాకు పులివెందుల రావద్దని చెబుతోంది. న్యాయం కోసం పోరాడటానికి సెక్యూరిటీ పెట్టుకుని తిరగాల్సిన పరిస్థితి ఉందని

# 'వర్మ' తీరు.. న్యాయ వ్యవస్థపై క్షిపణి ప్రయోగం లాంటిది!



**హైదరాబాద్ పెన్ పవర్:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ తీరుపై సుప్రీంకోర్టు.. తీవ్ర సంచలన వ్యాఖ్యలు చేసింది. %---%వర్మ%-% తీరు.. న్యాయ వ్యవస్థపై క్షిపణి ప్రయోగం లాంటిది%--% అని పేర్కొంది. ఆయన వేసిన పిటిషన్‌ను కూడా కొట్టి వేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తుల వ్యవహార శైలి.. సుప్రీంకోర్టును, భారత పవిత్ర న్యాయవ్యవస్థను కూడా ప్రశ్నించేలా ఉందని.. దీనిని ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదని కూడా సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ క్రమంలో ఆయనను పదవి నుంచి తప్పించడం తప్ప.. మరో మార్గం లేదని పేర్కొంది.

**ఎవరు? ఏంటి?**

జస్టిస్ యశ్వంత్ వర్మ.. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా.. పదోన్నతి పొందారు. ఈ క్ర మంలో మార్చిలో ఆయన ఇంట్లో అగ్ని ప్రమాదం సంభవించింది. దీనిని నిలువరించేందుకు ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారులు రంగంలోకి దిగారు. నీళ్లు కొట్టారు. కానీ, ఆ ఇంట్లోని స్టోర్ రూమ్‌లో.. నిల్వ చేసి.. 500 రూపాయల నోట్ల కట్టలు(వందల కోట్లు ఉంటాయని అంచనా) బయట పడ్డాయి. వీటిలో సగం కాలి పోగా.. మిగిలిన వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే దేశంలో న్యాయవ్యవస్థపై విమర్శ ల పెల్లుబుకుతున్నాయి

ఖచ్చితంగా ఆసమయంలో వర్మ ఇంట్లో దొరికిన నగదు మరింత కలకలం రేపడంతో సుప్రీంకోర్టు సీరియస్‌గా తీసుకుని.. ఆయనను ఎలాంటి పనీ అప్పగించకుండా.. అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. అంతేకాదు.. సదరు నోట్ల కట్టలపై విచారణకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో కమిటీ వేసింది. ఈ కమిటీ పలుమార్లు విచారణ చేసి నివేదిక ఇచ్చింది. దీనిని అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా కేంద్రానికి పంపించారు. వర్మను పదవి నుంచి తప్పించాలని సిఫారసు చేశారు.

ప్రస్తుతం ఈ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లోనూ తీర్మానాలు పెండింగులో ఉన్నాయి. అయితే.. ఇంతలోనే సుప్రీంకోర్టు నియమించిన కమిటీలో తప్పులు ఎత్తి చూపుతూ.. సుప్రీంకోర్టును తప్పుబడుతు.. జస్టిస్ వర్మ.. అదే కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై రెండు సార్లు జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ఆయనను తీవ్రంగా తప్పుబట్టింది.తాజాగా జరిగిన విచారణలో %---%వర్మ%-% తీరు.. న్యాయ వ్యవస్థపై క్షిపణి ప్రయోగం లాంటిది%--% అని వ్యాఖ్యానిస్తూ.. ఆయన పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో పార్లమెంటు ద్వారా ఆయనను అభిశంసించేందుకు మార్గం సుగమం అయింది. చిత్రం ఏంటంటే.. ఈయన అభిశంసన తీర్మానం వివాదం అయి.. దేశ ఉపరాష్ట్రపతిగా ఉన్న ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

# కాలం గుర్తుచేస్తుంది.. ట్రంప్ సుంకాలపై జొమాటో సీఈవో పోస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతీయ ఉత్పత్తులపై భారీగా పన్నులు విధించడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. భారత్‌ను మిత్రదేశంగా పేర్కొంటూనే, దిగుమతులపై 50% వరకు పన్నులు విధించాలన్న ఆయన నిర్ణయంపై రాజకీయ, పారిశ్రామిక వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

**ట్రంప్ పన్నుల వివరాలు**

ట్రంప్ తాజా ప్రకటన ప్రకారం భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా ఉత్పత్తులు, తోలు ఉత్పత్తులపై అదనంగా 25% పన్నులు విధించబడతాయి. ఇప్పటికే ఉన్న 25% పన్నులకు ఇది అదనం కావడంతో, మొత్తం పన్ను భారం 50%కు చేరనుంది. ఈ నిర్ణయం ఈ నెల 27వ తేదీ నుంచి అమలులోకి రానుంది. ఈ భారీ పన్నులు భారతీయ వ్యాపార రంగానికి పెద్ద సవాలుగా మారనున్నాయి.

**దీపిందర్ గోయల్ వ్యాఖ్యలు**

ఈ పరిణామాలపై గోయల్ తన ఎక్స్ ఖాతాలో ఒక సుదీర్ఘ పోస్ట్ చేశారు. ఆయన పోస్ట్‌లో దేశానికి ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. "కాలం ఎప్పటికప్పుడు మన స్థానం ఏంటో గుర్తుచేస్తూనే ఉంటుంది. ఇప్పుడు పన్నుల రూపంలో మనముందు ఓ సవాల్ ఉంది. కానీ ఇవన్నీ ఎలా ఉన్నా, మన పనిని మనం నిరంతరం చేస్తూ ముందుకు సాగాలి. మన భవిష్యత్తును మనమే నిర్మించుకోకపోతే, ప్రపంచ శక్తులు మనపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఇలాంటి సమయంలో మనం ఆర్థికంగా, సాంకేతికంగా, రక్షణపరంగా, ముఖ్యంగా మన ఆశయాల్లో ఒక సమష్టిగా ముందుకు వెళ్లాలనే సంకల్పం తీసుకోవాలి. అప్పుడే మనం నిజమైన సూపర్‌పవర్‌గా ఎదుగుతాము." అని తెలిపారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశమయ్యాయి. చాలామంది గోయల్ వ్యాఖ్యలను దేశభక్తి, ధైర్యానికి నిదర్శనంగా పేర్కొంటున్నారు.

**భారత్ అధికారిక స్పందన**

ట్రంప్ నిర్ణయంపై భారత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది అన్యాయం.. అనుచితం అని పేర్కొంది. భారత ప్రభుత్వం తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అన్ని మార్గాలను పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అమెరికాతో ఈ అంశంపై చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ పరిణామాలు భవిష్యత్తులో అమెరికా-భారత్ సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తాయనేది వేచి చూడాలి.

ఈ క్లిష్ట సమయంలో గోయల్ వ్యాఖ్యలు ప్రజలలో ధైర్యాన్ని, ఆత్మనిర్భర్ భారత్ దిశగా ముందుకు సాగాలనే సంకల్పాన్ని నింపుతున్నాయి.

# వైసీపీ వర్సెస్ వివేకా !

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీకి ఎన్నో సమస్యలు మరెన్నో చిక్కు ముడులు ఆ పార్టీ నాయకులే చెప్పుకున్నట్లుగా సమస్యల నుంచి సంఘర్షణల నుంచి వైసీపీ పుట్టింది. ఈ రోజుకీ సమస్యలతోనే ఆ పార్టీ అలా ముందుకు సాగుతోంది అధికారంలో ఉన్నా లేకపోయినా వైసీపీకి ఉన్న సమస్యలు కొని తెచ్చుకున్న సమస్యలు ఇలా అనేకం ఉంటూనే ఉన్నాయి వాటి నుంచి బయటపడేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందా లేక వాటితోనే ముందుకు సాగుతోందా అన్నదే ఒక సందేహంగా పేర్కొంటారు.



**బాబాయ్ తోనే అంతా :**

వైసీపీకి వివేకాకు రాజకీయ సంబంధం కంటే వ్యక్తిగత సంబంధమే ఎక్కువ. ఆయన జగన్ కి సొంత బాబాయ్. వైఎస్సార్ కి సొంత తమ్ముడు. దాంతో పాటు ఆయన కూడా రాజకీయాల్లో చురుకైన పాత్ర నిర్వహిస్తూ వచ్చారు. ఇక చూస్తే కనుక వైఎస్సార్ మరణించినపుడు వైఎస్ వివేకానందరెడ్డి ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. జగన్ కాంగ్రెస్ ని వీడినపుడు ఆయన కాంగ్రెస్ ని అట్టిపెట్టుకునే ఉన్నారు. అదే పార్టీ ఆయనకు వ్యవసాయ మంత్రిగా అవకాశం ఇచ్చింది. ఆయననే వైఎస్ విజయమ్మ మీద కాంగ్రెస్ అభ్యర్థిగా పులివెందుల నుంచి పోటీకి పెట్టింది. అలా వైసీపీకి ఆయన తొలి రోజులలో ఎదురు నిలిచే వచ్చారు.

**వైసీపీలో సైతం అలా :**

ఇక వైసీపీలోకి ఆయన 2014 ఎన్నికల ముందు వచ్చారు. ఆయన వైసీపీ విజయానికి ఆ ఎన్నికల్లో కృషి చేశారు అని చెబుతారు. ఇక 2016లో ఆయనకు స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ టికెట్ ఇస్తే ఓటమి పాలు అయ్యారు. ఇక 2019లో ఆయన మరోసారి వైసీపీ విజయానికి ప్రచారం చేస్తూనే దారుణ హత్యకు గురి అయ్యారు. ఈ హత్య ఎవరు చేశారు అస్మదీయులా తస్మదీయులా అన్న నిజాన్ని సీబీఐ నిగ్గు తేల్చలేకపోయింది. వైఎస్ వివేకాను హత్య చేసిన వారు అంటూ ఆయన కుమార్తె సునీత అయితే వైసీపీలోని కీలక నేతల వైపు వేలెత్తి చూపిస్తోంది.

**కొలిక్కి రాని కేసుతో :**

ఈ కేసు ఒక కొలిక్కి అయితే రావడం లేదు. శాఖాపరంగా తమ దర్యాప్తు పూర్తి అయింది అని సీబీఐ చెప్పవచ్చు కానీ రాజకీయంగా ఈ కేసు ఎప్పటికీ క్లోజ్ అయ్యేది ఉండదనే అంటున్నారు వైఎస్ కుమార్తె వేళ్ళు వైసీపీ మీద చూపిస్తున్నాయి. దాంతో వైసీపీకి తీవ్ర ఇరకాటంగానే ఉంటోంది. 2024 ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్య కేసు విషయంలో వైఎస్ షర్మిల సునీత చేసిన ప్రచారం మీద వైసీపీ మీద తీవ్రంగా విమర్శించిన నేపథ్యంలో ఆ పార్టీ ఎంతగా నష్టపోయింది అందరికీ తెలిసిందే. ఇపుడు పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక వచ్చింది. దీంతో మరోసారి సునీత తన తండ్రి హత్యను గుర్తు చేసుకుంటూ వైసీపీ మీదనే ఘాటు విమర్శలే చేశారు.

**వెంటాడుతున్న వివేకా :**

వైసీపీని వివేకా ఒక విధంగా వెంటాడుతున్నారా అన్న చర్చ సాగుతోంది. వైసీపీ 2024 ఎన్నికల్లో ఓడింది. కానీ దారుణమైన పరాజయం పునాదులలో నుని బలంగా ఉన్న చోట సంభవించింది అంటే దానికి కారణం వివేకా హత్య కేసు అనే విశ్లేషిస్తారు ఈ విషయంలో వైసీపీ తన సత్య సంధతను ఎక్కడ నిరూపించుకుంటుందో తెలియదు కానీ ఆ పార్టీకి అయితే రాజకీయంగా మాత్రం ఇబ్బందులు తెచ్చేది గానే ఉంది. ప్రత్యర్థులు రాయలసీమకు వచ్చినపుడల్లా ఈ హత్య కేసుని ప్రస్తావిస్తారు దాంతో వైసీపీకి ఇరాకాటంగానే ఉంటుంది అని అంటున్నారు. మరి వైసీపీ తన ప్రత్యర్థులతో పోరాటం చేస్తోంది కానీ వివేకా రూపంలో ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం కనుగొనలేకపోతోంది. అలా కనుగొన్న నాడే వైసీపీకి పులివెందుల అయినా కడప అయినా రాయలసీమ అయినా పూర్తి పూర్వ వైభవం దక్కుతుందన్న విశ్లేషణలు అయితే ఉన్నాయి. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# రేవంత్‌కు ఇన్సల్ట్ జరిగిందా?.. ఏంటీ చర్చ!

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అవమానం జరిగిందా? ఆయన ఆవేదన చెందారా? అంటే.. ఔననే అంటున్నారు కాంగ్రెస్ నాయకులు. ఈ విషయంపై ప్రతిపక్షాలు కూడా కామెంటు చేస్తున్నాయి. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం కోసం వేచి చూస్తున్నారు. అయితే.. ఈ విషయంలో జోక్యం చేసుకుని కేంద్రం బిల్లుకు అడ్డు పడుతోందన్న వాద నను రేవంత్ రెడ్డి వినిపిస్తున్నారు. అయితే.. ఢిల్లీలో ధర్నా చేయడం ద్వారా.. జాతీయస్థాయిలో తమ డిమాండ్‌ను చర్చించేలా చేయాలని ప్లాన్ చేశారు. అది జరిగింది. ఇక, ఈ పరిణామాలు ఇలా ఉంటే.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయి.. ఈ విషయంపై ఏదో ఒకటి తేల్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. దీనికి గాను.. ఆయన అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అంటే.. పక్కా ప్రూఫులు, బీసీలపై చేయించిన కులగణన రిపోర్టు.. వంటివాటిని కూడా సిద్ధంగా ఉంచుకున్నారు. రాష్ట్రపతి ఏం కోరినా సమర్పించేలా అధికారులనుకూడా రెడీ చేశారు. అయితే.. రాష్ట్రపతి అప్పాయింట్‌మెంటు విషయంలోనే సీఎం రేవంత్‌కు ఇన్సల్ట్ జరిగిందనే చర్చ తెర మీదికి వచ్చింది. తొలుత రాష్ట్రపతి కార్యాలయం నుంచి అప్పాయింట్‌మెంటును ఖరారు చేస్తూ.. సమా చారం అందినట్టు ప్రచారం జరుగుతోంది. కానీ.. గంటలోనే ఈ సమాచారం డిలీట్ కావడం.. దీనిపై ఎలాం టి అప్‌డేట్ లేకపోవడంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా.. రాష్ట్రపతి అప్పాయింట్మెంటుపై ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు.



రాష్ట్రపతి అప్పాయింట్‌మెంటు ఇచ్చే విషయంలోనూ కేంద్ర పెద్దలుజోక్యం చేసుకుంటున్నా రని అన్నా రు. ఇది ప్రజాస్వామ్యంలో మంచిది కాదరని.. రాజ్యాంగ బాధ్యతలు నిర్వర్తించే వారిని కూడా తమ చెప్పు చేతల్లో పెట్టుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రెండు రోజులు గడుస్తోందని.. రాష్ట్రపతి అ ప్పాయింట్‌మెంటు కోసం వేచి చూస్తున్నామని అన్నారు. ఈ పరిణామాలపై ఇటు కాంగ్రెస్ పార్టీ నాయ కులు.. అటు విపక్ష నాయకులు కూడా అవ మానం జరిగిందనే వ్యాఖ్యలు చేస్తున్నారు. మరి ఎప్పటికి రేవంత్‌కు రాష్ట్రపతి అప్పాయింట్‌మెంటు లభిస్తుందో చూడాలి.

# కేసీఆర్...జైలూ...రేవంత్ కామెంట్స్ వైరల్ !



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణాలో రాజకీయం పీక్స్ కి చేరుకుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను ప్రభుత్వానికి అప్పగించడంతో ఒక్కసారిగా పాలిటిక్స్ హీటెక్కింది ఈ నివేదికలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఆరోపణలు ఉన్నాయి. అలాగే ప్రాజెక్ట్ ని పెద్ద ఎత్తున అప్పులు తెచ్చి అనవసర వ్యయం చేశారు అన్నది కూడా నివేదిక చెబుతోంది. దాంతో ఈ ప్రాజెక్టు నివేదికను అసెంబ్లీలో పెట్టి అందరి అభిప్రాయం తీసుకుని ఆ మీదట చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అనుకుంటోంది అన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో నిజంగా ఈ కేసులో ఏమవుతుంది అన్న చర్చ అయితే అందరిలో ఉంది.

**కేసీఆర్ కేరాఫ్ ఫాం హౌస్ :**

తెలంగాణా జాతిపితగా తన పార్టీ క్యాడర్ చేత అభిమానుల చేత గొప్పగా పిలిపించుకునే కేసీఆర్ గత రెండేళ్ళుగా ఎర్రవెల్లి ఫాం హౌస్ కే పరిమితం అయ్యారు. ఆయన బయటకు పెద్దగా రావడం లేదు. ఆయన అసెంబ్లీకి కూడా రావడం లేదు. ఆయనను చూసేందుకు కూడా అభిమానులకు క్యాడర్ కి కూడా అంతగా అవకాశం అయితే దక్కడం లేదు ఒక విధంగా చూస్తే కేసీఆర్ కొందరు పార్టీ ముఖ్యులతో తప్ప ఎవరినీ కలవడం లేదు అని అంటున్నారు. దాంతో అదే ఆయనకు స్వీయ నిర్భంధంగా మారిందా అన్నది కూడా ప్రత్యర్థుల విమర్శగా ఉంది.

**అంతకంటే పెద్ద శిక్ష :**

తెలంగాణాను సాధించిన నేతగా రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ కి తెలంగాణాలో ఇపుడు అధికారం పోయింది. దాంతో ఆయన జనాలకు దూరంగా ఫాం హౌస్ లో ఉంటున్నారు. ఒక విధంగా ఆయనకు ఆయనే స్వీయం నిర్భంధంలో ఉంటున్నారు అది చాలాదా అంటున్నారు తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి. ఆయనకు అంతకంటే పెద్ద శిక్ష వేరేగా కావాలా అని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ ఉన్న ఎర్రవెల్లి ఫాం హౌస్ కి చర్లపల్లి జైలుకు పెద్ద తేడా ఏముంది అంటూ రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎక్కడ అయినా ఒక్కటేగా అని అంటున్నారు.

**కక్ష సాధింపు లేదా :**

తనకు కేసీఆర్ మీద రాజకీయ కక్ష ఏమీ లేదని ఆయన విషయంలో కక్ష సాధింపు చర్యలు తీసుకోమని కూడా చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో నివేదిక మీద అసెంబ్లీలో చర్చింది ఆ మీదట ఏ రకమైన చర్యలు తీసుకోవాలో తీసుకుంటామని ఆయన అంటున్నారు. రేవంత్ రెడ్డి మాటలు బట్టి చూస్తే కేసీఆర్ కి జైలు అరెస్టు ఇలాంటివి అన్నీ ఏమీ ఉండవనే అంటున్నారు ఆయన విషయంలో తనకు కన్సర్న్ ఉందని అందుకే ఆయన అనారోగ్యం పాలు అయినపుడు కూడా వెళ్ళి పరామర్శించాను అని చెబుతున్నారు.

**అంతా వ్యూహాత్మకమేనా :**

జైలుకు కేసీఆర్ ని పంపుతారు అన్న వార్తలు ఒట్టివి అన్నది రేవంత్ రెడ్డి మాటలు స్పష్టం చేస్తున్నాయి. కేసీఆర్ ని నిజంగా ఈ వయసులో జైలుకు పంపిస్తే అది కచ్చితంగా కాంగ్రెస్ కే బూమరాంగ్ డెసిషన్ అవుతుంది అని అంటున్నారు. పైగా కేసీఆర్ కి ఒక్కసారిగా సానుభూతిని అందించిన వారు అవుతారని అంటున్నారు. జైలుకు వెళ్ళిన వారు అంతా విజేతలుగానే ఉన్నారని రాజకీయ వర్తమానం నిరూపిస్తోంది. అందుకే కేసీఅర్ విషయంలో కాంగ్రెస్ తొందరపడదనే అంటున్నారు. మొత్తానికి ఎర్రవెల్లి ఫాం హౌస్ చర్లపల్లి జైలు రెండూ ఒక్కటే అని రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ మాత్రం వైరల్ అవుతున్నాయి

# నన్ను రిలీజ్ చేసి వేలంలోకి పంపండి.. రాజస్థాన్‌కు సంజు శాంసన్ గుడ్ బై



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో చేరనున్నాడనే వార్తలు గత కొంతకాలంగా బాగా వైరల్ అయ్యాయి. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ శాంసన్ ను జట్టులోకి తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్టు తెలిపి ఈ వార్తలకు మరింత బలం చేకూర్చాడు. ఆ తర్వాత సంజు రాజస్థాన్ జట్టులోనే 2026 ఐపీఎల్ సీజన్ వరకు ఉంటాడనే వార్తలు చర్చనీయాంశమయ్యాయి. అయితే ఇప్పుడు సంజు శాంసన్ విషయంలో మరో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ వేలంలోకి వెళ్లనున్నట్టు దాదాపు కన్ఫర్మ్ అయినట్టు సమాచారం. సంజు చెన్నై జట్టులో చేరడం సంగతి పక్కన పెడితే అతను రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉండడానికి ఆసక్తి చూపించినట్టు సమాచారం. రాజస్థాన్ ఫ్రాంచైజీని విడుదల చేయాలని అధికారికంగా రిక్వెస్ట్ చేసినట్టు క్రిక్‌బజ్ కన్ఫర్మ్ చేసింది. గురువారం (ఆగస్టు 7) క్రిక్‌బజ్‌లో నివేదిక ప్రకారం, సామ్సన్, రాజస్థాన్ రాయల్స్ కు మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయని.. తనని వేలంలోకి పంపాల్సిందిగా సంజు కోరినట్టు తెలుస్తోంది. సామ్సన్ ఇకపై రాయల్స్‌తో కొనసాగాలని కోరుకోవడం లేదని అతని కుటుంబ సభ్యులు బహిరంగంగా చెబుతున్నారు.

ఐపీఎల్ చరిత్రలో రాజస్థాన్ రాయల్స్ తరపున సంజు శాంసన్ అత్యధిక మ్యాచ్ (149) లు ఆడాడు. అంతేకాదు ఈ ఫ్రాంచైజీ తరపున 4027 పరుగులతో టాప్ స్కోరర్ గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ లో 2021 సీజన్‌కు ముందు సామ్సన్ రాజస్థాన్ కెప్టెన్ గా ఎంపికయ్యాడు. గత నాలుగు సీజన్ లలో శాంసన్ మొత్తం 67 మ్యాచ్‌ల్లో కెప్టెన్సీ చేసి 33 విజయాలను అందించాడు. 2025లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఘోరంగా ఆడింది. 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు విజయాలతో 9వ స్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో ఓవరాల్ గా తొమ్మిది మ్యాచ్‌ల్లో 35.62 సగటు.. 140.39 స్ట్రైక్ రేట్‌తో శాంసన్ 285 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో శాంసన్ కేవలం ఒక హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు.

**శాంసన్ పై మాకు ఆసక్తి ఉంది:**

"మేము సంజు శాంసన్ ను ఖచ్చితంగా మా జట్టులో పరిగణిస్తాము. అతను ఒక ఇండియన్ బ్యాటర్.. వికెట్ కీపర్ కూడా.

అదే విధంగా ఇన్నింగ్స్ ను కూడా ఓపెన్ చేయగలడు. అతను మాకు అందుబాటులో ఉంటే, ఖచ్చితంగా మా స్క్వాడ్ లో తీసుకోవడానికి ప్రయత్నిస్తాం. మేము ఇంకా ట్రేడ్ ఆప్షన్స్ ను ఇంకా నిర్ధారించుకోలేదు. కానీ అతడిని మా జట్టులో తీసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాం. రాజస్థాన్ రాయల్స్‌తో మేము ఇంకా అధికారికంగా ఏమీ మాట్లాడలేదు". అని సూపర్ కింగ్స్ అధికారి ఒకరు అన్నారు.

# టేలర్ కంబ్యాక్ అదుర్స్.. మూడున్నరేళ్లు క్రికెట్ ఆడకపోయినా టాప్ స్కోరర్

**హైదరాబాద్ పెన్ పవర్:** జింబాబ్వే మాజీ కెప్టెన్ బ్రెండన్ టేలర్ పై ఐసీసీ నిషేధం ముగిసిన తర్వాత అంతర్జాతీయ క్రికెట్ లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. న్యూజిలాండ్‌తో గురువారం (ఆగస్టు 7) ప్రారంభమైన రెండో టెస్టు ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకున్నాడు. జింబాబ్వే క్రికెట్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ బ్యాటర్ గా పేరున్న టేలర్ తన కంబ్యాక్ మ్యాచ్ లో అదరగొట్టాడు. జట్టు విఫలమైనా తాను మాత్రం రాణించాడు. 44 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఈ టెస్టులో మొదట బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వే 125 పరుగులకే ఆలౌటైంది. వీటిలో టేలర్ 107 బంతుల్లో 6 ఫోర్లతో 44 పరుగులు చేసి జట్టు పరువును కాపాడాడు. 39 ఏళ్ల టేలర్ సెప్టెంబర్ 2021లో అకస్మాత్తుగా రిటైర్ అయిన తర్వాత ఎలాంటి క్రికెట్ ఆడుతూ కనిపించలేదు. టేలర్ 2004 నుంచి 2021 మధ్య జింబాబ్వే తరపున 34 టెస్టులు ఆడాడు. 36.25 యావరేజ్ తో 2320 పరుగులు చేశాడు. వీటిలో 6 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రీ ఎంట్రీలో ఈ వెటరన్ బ్యాటర్ ఫామ్ పై అనుమానాలు నెలకొన్నాయి. అయితే అందరి అంచనాలకు చెక్ పెడుతూ టేలర్ అద్భుతంగా రాణించాడు. కఠినమైన న్యూజిలాండ్ బౌలర్లను ఎదర్కొంటూ తనలోని పాత ఫామ్ ఇంకా అలాగే ఉందని నిరూపించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే తొలి ఇన్నింగ్స్ లో జింబాబ్వే 125 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన న్యూజిలాండ్ తొలి



రోజు ఆట ముగిసేసరికి వికెట్ నష్టానికి 174 పరుగులు చేసింది.

**అసలేం జరిగిందంటే..?**

2022 లో బ్రెండన్ టేలర్ పై ఐసీసీ బ్యాన్ విధించింది. ఫిక్సింగ్ కు పాల్పడ్డాడని ఒప్పుకున్న టేలర్ కు..ఐసీసీ యాంటీ కరప్షన్ కోడ్ లో ఐసీసీ యాంటీ డోపింగ్ కోడ్ ను ఉల్లంఘించినందుకు అతడి మీద మూడున్నరేళ్ల పాటు నిషేధం వేసింది. 2019లో ఓ భారత వ్యాపారవేత్త, తనను మ్యాచ్ ఫిక్సింగ్ చేయమని బెదిరించాడని, అందుకు అతను 15 వేల అమెరికన్ డాలర్లు ఆఫర్ చేశాడని ట్విటర్ వేదికగా ఆరోపణలు చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. 2021 సెప్టెంబర్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన టేలర్.. 2019లో ఓ ప్రముఖ భారత వ్యాపారవేత్త ఆహ్వానం మేరకు భారత్‌కు వచ్చానని, ఆ సందర్భంగా ఓ పార్టీలో కొందరు తనకు కొకైన్ ఆఫర్ చేశారన్నాడు. తాను కొకైన్ సేవిస్తుండగా వీడియోలు తీసి బెదిరించడం మొదలుపెట్టారని, ఈ క్రమంలోనే మ్యాచ్ ఫిక్సింగ్ కూడా చేయమన్నారని సంచలన స్టేట్‌మెంట్‌ను విడుదల చేశాడు.

# ఒకే ఫార్మాట్ లో 650 వికెట్లు.. టీ20 నెంబర్ వన్ బౌలర్‌గా ఆఫ్ఘనిస్తాన్ స్టార్ స్పిన్నర్




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 క్రికెట్ లో ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రపంచంలో ఎక్కడ క్రికెట్ లీగ్ జరిగినా ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ను పోటీ పడి మరీ తీసుకుంటారు. దశాబ్ద కాలానికి పైగా టీ20 క్రికెట్ లో తనదైన మార్క్ చూపిస్తున్నాడు. ఇప్పటికీ రషీద్ స్పిన్ బ్యాటర్లకు ఒక సవాలే. తన స్పిన్ మాయాజాలంతో టీ20 క్రికెట్ లో ఎన్నో రికార్డులు తన పేరిట లిఖించుకున్న రషీద్ ఖాన్.. తాజాగా టీ20 క్రికెట్ లో చరిత్ర సృష్టించాడు. టీ20 ఫార్మాట్ లో అత్యధిక వికెట్లు తీసుకొన్న బౌలర్ గా రికార్డులకెక్కిన రషీద్.. ఈ ఫార్మాట్ లో మరో సరికొత్త రికార్డ్ ను నెలకొల్పాడు. టీ20 ఫార్మాట్ లో 650 వికెట్లు తీసిన తొలి ఆటగాడిగా రషీద్ ఖాన్ చరిత్ర పుటల్లో తన పేరును లిఖించుకున్నాడు. మంగళవారం (ఆగస్టు 5) లార్డ్స్‌లో జరిగిన ది హండ్రెడ్ లీగ్ తొలి మ్యాచ్ లో ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ఈ ఘనతను అందుకున్నాడు. ఓవల్ ఇన్విన్సిబుల్స్ తరపున ఆడుతున్న రషీద్ లండన్ స్పిరిట్‌పై మూడు వికెట్లు పడగొట్టి ఈ మైలురాయిని చేరుకున్నాడు. వేన్ మాడ్సెన్, లియామ్ డాసన్, ర్యాన్ హిగ్గిన్స్‌లను ఔట్ చేసి ప్రత్యర్థి జట్టు 80 పరుగులకే ఆలౌట్ అయ్యేలా చేశాడు. ఓవరాల్ గా టీ20 క్రికెట్ లో రషీద్ ఖాన్ 478 ఇన్నింగ్స్‌ల్లో 18.54 సగటుతో 651 వికెట్లు పడగొట్టాడు. 582 మ్యాచ్‌ల్లో బ్రావో 631 వికెట్లతో రెండో స్థానంలో.. 589 వికెట్లతో వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ (547), బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ (498) వికెట్లతో నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. 26 ఏళ్ల ఈ రషీద్ ఖాన్ ఇటీవలే జరిగిన ఐపీఎల్ సీజన్ 2025లో పెద్దగా రాణించలేదు. 15 మ్యాచ్‌లలో 57.11 సగటుతో 9 వికెట్లు మాత్రమే పడగొట్టగలిగాడు. ఐపీఎల్ లో విఫలమైనా హండ్రెడ్ లీగ్ లో ఈ ఆఫ్ఘన్ స్పిన్నర్ ఫామ్ లోకి వచ్చాడు.

# వాటిని కాదన్నందుకు హృతిక్ ఆవేదన

బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనెల 14న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కాబోతుంది. ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించిన కారణంగా తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. వార్ 2 సినిమా ట్రైలర్‌కి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో మేకర్స్ అదే పాజిటివ్ బజ్ కంటిన్యూ అయ్యే విధంగా ప్రమోషన్స్ చేస్తున్నారు. వార్ 2 సినిమా ప్రమోషన్‌లో భాగంగా హృతిక్ రోషన్ ఇటీవల ఒక చిట్ చాట్‌లో పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ముఖ్యంగా కెరీర్ ఆరంభం నుంచి హృతిక్ వదులుకున్న కొన్ని ప్రాజెక్ట్‌ల గురించి చెప్పుకొచ్చాడు. ఆ ప్రాజెక్ట్‌ల గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చర్చ జరుగుతోంది.



అమీర్ ఖాన్ దిల్ చహ్తా హై

హృతిక్ రోషన్ కెరీర్ ఆరంభంలో 'దిల్ చహ్తా హై' చేయాల్సి ఉంది. ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో 2001లో ఆ సినిమా ఛాన్స్ హృతిక్ రోషన్ వద్దకు మొదట వచ్చిందట. కొన్ని కారణాల వల్ల ఆ సినిమాను హృతిక్ చేయలేక పోయాడు. అదే సమయంలో మంచి జోష్ లో ఉన్న అమీర్ ఖాన్ ఆ సినిమాను చేశాడు. అమీర్ ఖాన్ చేసిన దిల్ చహ్తా హై సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ సినిమాను వదిలేసినందుకు ఖచ్చితంగా హృతిక్ రోషన్ ఫీల్ అవుతూ ఉంటాడని అంతా అనుకుంటూ ఉంటారు. తాజాగా అదే విషయాన్ని గురించి హృతిక్ రోషన్ మాట్లాడుతూ ఆ సినిమాను చేయలేకపోయినందుకు ఖచ్చితంగా బాధగా ఉందని, ఒక మంచి సినిమా మిస్ అయినందుకు చింతించకుండా ఎలా ఉంటామని అన్నాడు.



**3 ఇడియట్స్ హృతిక్ రోషన్ చేయాల్సింది**

దిల్ చహ్తా హై సినిమా తర్వాత రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వంలో చేయాల్సిన '3 ఇడియట్స్' సినిమాను సైతం వదిలేసినట్లు హృతిక్ రోషన్ చెప్పుకొచ్చాడు. ఆ సినిమా కథ విషయంలో చర్చలు జరుగుతున్న సమయంలోనే కొన్ని కారణాల వల్ల తప్పుకున్నట్లు హృతిక్ చెప్పుకొచ్చాడు. ఆ సినిమాను ఆమీర్ ఖాన్ చేయడం, భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం తెలిసిందే. 3 ఇడియట్స్ కమర్షియల్‌గా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా ఒక గొప్ప సినిమాగా ఇండియన్ సినీ చరిత్రలో నిలిచిపోయింది. అలాంటి సినిమాను మిస్ అయినందుకు ఖచ్చితంగా చింతిస్తున్నాను అంటూ హృతిక్ రోషన్ తన ఆవేదన వ్యక్తం చేశాడు. మంచి కథలు, మంచి సినిమాలు అప్పుడప్పుడు మిస్ కావడం అందరికీ సహజమే.

**వార్ 2 బాక్సాఫీస్ ను షేక్ చేయడం ఖాయం**

ఆ రెండు సినిమాలను మిస్ చేసుకున్నందుకు చింతిస్తున్నాను అంటూనే ఆ రెండు సినిమాలు అమీర్ ఖాన్ వంటి మంచి నటుడు చేయడం వల్ల లాభం పొందాయి అని నేను భావిస్తున్నాను అన్నాడు. గొప్ప సినిమాలకు మంచి నటులు అవసరం. ఆ కథలు అమీర్ ఖాన్ కి మరింతగా సెట్ అయ్యాయి అనిపిస్తుందని హృతిక్ రోషన్ చెప్పుకొచ్చాడు. ఆ సినిమాలు నేను చేసి ఉంటే బాగుండేది అని అనుకోవడం తో పాటు అమీర్ ఖాన్ ఆ సినిమాలు చేయడం వల్ల మంచి ఫలితం దక్కింది అనేది ఆయన మాట. వార్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న హృతిక్ రోషన్ ఈ సినిమాతో అంతకు మించిన బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంటాను అనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఈ సినిమా ఖచ్చితంగా రూ.1000 కోట్ల సినిమా అంటున్నారు. మరి ఈ స్పై థ్రిల్లర్ ఏ మేరకు హిట్ అయ్యేనో చూడాలి.



ఐశ్వర్య రాజేష్ తాజా ఫోటోలో జీవితంలోని సాధారణ క్షణాలను స్వీకరించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com